
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:28 హైదరాబాద్, గురువారం, 10 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మాజీ సీఎంలు కేసీఆర్( జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు.



ఆ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణ శాసనం

"బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. నగరంలో ఏపీ ప్రజలు 20 శాతం వరకూ ఉన్నారు. హైదరాబాద్‌కు ఉమ్మడి జలాల నుంచి తాగునీరిచ్చేలా కేసీఆర్ చర్చించాల్సింది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది.

తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేది.

సీమాంధ్ర పాలకుల కంటే వెయ్యి రెట్లు కేసీఆర్ ద్రోహం

ఉమ్మడి ఏపీలో సీమాంధ్ర పాలకులు చేసిన అన్యాయానికి వెయ్యి రెట్లు కేసీఆర్ ద్రోహం చేశారు. సీమాంధ్ర పాలకులకు ఒక కొరడా దెబ్బ కొడితే.. కేసీఆర్‌ను వెయ్యి దెబ్బలు కొట్టాలి. గతంలో పాలమూరు-రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి తగ్గించారు. ఏపీ 10 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టీఎంసీకి తగ్గించారు. ఏడాదికి కిలోమీటర్ టన్నెల్ పూర్తిచేసి ఉంటే ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేది. గతంలో వెయ్యికోట్ల ప్రాజెక్టు అంచనా రూ. 3వేల కోట్లకు పెరిగింది. 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్ఎల్‌బీసీని పక్కన పెట్టారు. కృష్ణా జలాలను దారి దోపిడీ చేసే అవకాశం ఏపీకి ఆయనే ఇచ్చారు.

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం

కేసీఆర్ పాలనలో నిర్ణయాలు, మా పాలనలో నిర్ణయాలపై చర్చిద్దాం. వీధుల్లో, పబ్బుల్లో, క్లబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చిద్దామన్నా. దయచేసి నన్ను క్లబ్బులు, పబ్బులకు పిలవొద్దు.. నేను రాను. కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తాం. స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా అసెంబ్లీకి ఆహ్వానిస్తాం. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా.. ఎలాంటి గందరగోళం లేకుండా సభ నిర్వహిస్తాం. ప్రశాంత వాతావరణంలో అర్థవంతమైన చర్చ నిర్వహిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ఆయన ఆరోగ్యంగా ప్రజాజీవితంలో ఉండాలి. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చపెడదాం. అక్కడ మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. నాకేమీ భేషజాలు లేవు.. కేసీఆర్ నాకంటే చాలా సీనియర్. నేను కూడా రావాలని ఆయన కోరుకుంటే తప్పకుండా వెళ్తా. ఫామ్‌హౌస్‌లో భేటీకి కేసీఆర్ తేదీ నిర్ణయించి చెప్పాలి. ఎర్రవల్లికి మంత్రుల బృందాన్ని పంపిస్తా. కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా అక్కడే చర్చిద్దాం.

మీ కుటుంబ గొడవలను జనం గమనిస్తున్నారు

నేపాల్‌లో ఓ యువరాజు కుటుంబంలో అందర్నీ చంపి రాజయ్యాడు. కేసీఆర్ కుటుంబంలో సమస్య ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలి. కులపెద్దలు, పెద్ద మనుషులతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. కేసీఆర్ కుటుంబ గొడవలు వీధి బాగోతాల్లా ఉన్నాయి. బావ, బావమరిది, చెల్లి గొడవలను జనం గమనిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే: కిషన్‌రెడ్డి

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. ఇవాళ(బుధవారం)



ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి.

మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## 'రిటైర్మెంట్' తర్వాత.. అమిత్ షా ప్లాన్ ఇదేనా..?

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



"రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

## స్మగ్లర్ల తెలివికి కళ్లు తిరగాల్సిందే.. చెప్పుల హీల్స్‌లో కొకైన్ ప్యాకెట్లు..

హైదరాబాద్‌లో యాక్టివ్‌గా ఉన్న అత్యంత అధునాతన, ఇంటర్నేషనల్ డ్రగ్స్ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ధ్వంసం చేసింది. ఈ నెట్‌వర్క్‌లో హైదరాబాద్‌లోని కోంపల్లికి చెందిన ఓ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ సూర్య అన్నమనేని కీలక పాత్ర పోషించాడు.



భాగ్యనగరంలో మరోసారి డ్రగ్స్ దందా బయటపడింది. హైదరాబాద్ లో యాక్టివ్‌గా ఉన్న అత్యంత అధునాతన, ఇంటర్నేషనల్ డ్రగ్స్ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ధ్వంసం చేసింది. ఈ నెట్‌వర్క్‌లో హైదరాబాద్‌లోని కోంపల్లికి చెందిన ఓ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ సూర్య అన్నమనేని కీలక పాత్ర పోషించాడు. నగరంలోని మల్నాడు కిచెన్ అనే రెస్టారెంట్‌కు సూర్య యజమాని (

సూర్యను ఈగల్ టీమ్ అతడి రెస్టారెంట్ సమీపంలో పట్టుకుంది. అతడి టాటా స్కార్పియోను తనిఖీ చేయగా అందులో 10 గ్రాముల కొకైన్, 3.2 గ్రాముల గంజాయి, 1.6 గ్రాముల ఎక్టసీ మాత్రలు లభ్యమయ్యాయి. అలాగే ఆ కారులో ఓ కార్డ్‌బోర్డ్ బాక్స్ కూడా లభ్యమైంది. ఆ బాక్స్‌లో పింక్ కలర్ హై హీల్స్ చెప్పులు ఉన్నాయి. ఆ హై హీల్స్‌ను తెరిచి చూడగా లోపల కొకైన్ ప్యాకెట్లు దొరికాయి. సూర్య అరెస్ట్ హైదరాబాద్‌లోని సంపన్న వర్గాలకు చెందిన వారి డ్రగ్స్ వినియోగాన్ని మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. బెంగళూరులోని ఓ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పని చేసిన సూర్య 2020లో హోటల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టాడు.

ఢిల్లీ, బెంగళూరు, గోవాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న నైజీరియన్ డ్రగ్స్ గ్యాంగ్‌తో తనకు సంబంధాలున్నట్టు సూర్య అంగీకరించినట్టు తెలుస్తోంది. అతడికి హిమాయత్ నగర్, వరంగల్, ఖాజీగుడాలో కూడా నెట్‌వర్క్ ఉన్నట్టు సమాచారం. అలాగే హైదరాబాద్‌లోని పలు హై స్కేల్ పబ్స్‌లో కూడా తాను డ్రగ్స్ తీసుకున్నట్టు ఈగల్ టీమ్ ఎదుట సూర్య అంగీకరించినట్టు తెలుస్తోంది. అతడి నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు ఈగల్ టీమ్ ప్రయత్నిస్తోంది.

## సీవీ ఆనంద్ కృషి.. వారసత్వ సంపద అప్పుడలా.. ఇప్పుడిలా

హైదరాబాద్, జులై 9: దేశ వారసత్వ సంపద వెలకట్టలేని ఆస్తి. పురాతన కట్టడాలు ఎక్కడున్నా వాటిని పరిరక్షించి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ఎంతో ఉంది. దీనిని అక్షరాలా అమలు చేశారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ).. సీవీ ఆనంద్. ఆయన కృషి, పట్టుదలతో హైదరాబాద్ పాతబస్తీలో ఉన్న పురానీ హవేలీ లోని పాత కొత్వాల్ కార్యాలయానికి మునుపటి శోభ తీసుకొచ్చారు. ఆ పురాతన భవంతికి పూర్తి స్థాయి మరమ్మత్తులు చేయించి, కొత్త సొబగులద్ది, మళ్లీ ఆ మహల్‌ను భావితరాల ముందుంచారు.




ఇవాళ పురానీ హవేలీలో సరికొత్తగా కొత్వాల్ ఆఫీస్ ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ఎక్స్' లో ఒక పోస్ట్ చేశారు. ' ఈ రోజు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోజు. పురానీ హవేలీలోని పాత కొత్వాల్ కార్యాలయం పున:ప్రారంభోత్సవం జరిగింది. దాదాపు 4 సంవత్సరాల క్రితం, ఈ భవనం పైకప్పు కూలిపోయింది. దీంతో ఆ పురాతన భవంతని కూల్చివేయాలనే నిర్ణయానికి వచ్చారు. కానీ మన వారసత్వాన్ని నాశనం చేయాలనే ఆలోచన నాకు నచ్చలేదు. దీనికి ఎలాగైనా పూర్వ వైభవం తీసుకురావాలన్న తలంపుతో స్పాన్సర్ కోసం వెతికాను. గ్రీన్కో సంస్థ సీఎండీ అనిల్ ఈ పునరుద్ధరణకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. అంతే, ఈ భవంతి మరమ్మత్తు పని డిసెంబర్ 2022లో ప్రారంభమైంది. కానీ 2023 అక్టోబర్‌లో నా బదిలీతో, అది ఆగిపోయింది. తరువాత సెప్టెంబర్ 2024లో, నేను %జూ%(కమిషనర్ ఆఫ్ పోలీస్)గా తిరిగి పోస్ట్ చేయబడినప్పుడు, నేను పనిని తిరిగి ప్రారంభించాను. హెరిటేజ్ సైట్ పునరుద్ధరణ అనేది ఒక శ్రమతో కూడిన ప్రక్రియ. ఎంతో ఓపికపట్టాలి. దక్కన్ టెర్రైన్ ఏజెన్సీలకు చెందిన మీర్ ఖాన్ ఎంతో ప్రశంసనీయమైన పని చేయడంతో మేము దానిని తిరిగి ప్రారంభించబోతున్నాము. ఇప్పటి నుండి కోత్వాల్ పాత నగరాన్ని సందర్శించినప్పుడు కూర్చోవడానికి ఒక స్థలం ఉంటుంది!' అని ఆనంద్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జులై 09: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. పార్టీ వీడి ఎందుకు వెళ్లి పోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవి లత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ




సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు.

బుధవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు.

పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయ పడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# ప్రాజెక్టు విష్ణుతో ఆర్థిక స్వావలంబన

ఆర్థిక వ్యవస్థలో జర్మనీ దేశాన్ని పక్కన పెట్టాం. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. భవిష్యత్ కాలంలో చైనాను అధిగమించబోతున్నాం. అమెరికాకు దగ్గరగా వెళ్లబోతున్నాం.. ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదు.. రక్షణ పరంగా కూడా అంతే స్థాయిలో వృద్ధిని సాధించబోతున్నాం. ఇదేదో అడ్డగోలుగా చెబుతున్న మాట కాదు. సరదాగా చేస్తున్న వ్యాఖ్య అంతకన్నా కాదు. ఇటీవల పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ తర్వాత మన సైనిక సామర్థ్యం.. మన ఆయుధ సామర్థ్యం.. ప్రపంచానికి తెలిసింది. ముఖ్యంగా యుద్ధ విమానాలను వాడటంలో మనం ఉపయోగిస్తున్న సాంకేతికత ప్రపంచానికి సరికొత్తగా కనిపించింది. అయితే దీనిని ఇక్కడితోనే ఆపివేయాలని భారత ప్రభుత్వం అనుకోవడం లేదు. ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను భారతదేశం నిర్మించుకుంటున్నది.ఇప్పటికే డిఆర్డిఓ అత్యంత ఆధునికమైన ఆయుధాలను తయారు చేస్తున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలో వివిధ రకాల 12 హైపర్ సోనిక్ యుద్ధ క్షిపణులు సిద్ధమవుతున్నాయి. ఇవి దాడి చేయడం మాత్రమే కాదు.. శత్రు దేశాల రక్షణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. ప్రాజెక్టు విష్ణు లో భాగంగా డిఆర్డిఓ ఈ మిషన్ చేపడుతోంది.. డిఆర్డిఓ చేపడుతున్న మిషన్ లో హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్, హైపర్ సోనిక్ క్రూజ్ మిస్సైల్స్, హైపర్ సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. దాడిలో అత్యంత వేగవంతమైన సామర్థ్యం.. అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానం వీటిలో ఉపయోగిస్తున్నారు. వీటి ద్వారా శత్రువులను అత్యంత బలంగా ఎదుర్కోవడం.. వెంటనే తుద ముట్టించడం వీటి లక్ష్యమని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా ఏడాది క్రితం డిఆర్డిఓ హైపర్ సోనిక్ మిస్సైల్ పరీక్షను అత్యంత విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రయోగం ద్వారా దేశ స్క్రామ్ జెట్ ఇంజన్ అభివృద్ధిలో ఇది కీలకమైన రాయిగా నిలిచింది.. అంతేకాదు ఈ వ్యవస్థలను అభివృద్ధి చేసి చైనా, రష్యా, అమెరికా స్థాయిలో భారత్ నిలిచింది. లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ కెపాసిటీ ఉన్న మోస్ట్ పవర్ఫుల్ కంట్రీస్ లో మన దేశం ఒకటిగా నిలిచింది. ధ్వని కంటే ఐదు రెట్ల వేగంతో ప్రయాణించే కెపాసిటీ ఉన్న ఆయుధాలను హైపర్ సోనిక్ అని పిలుస్తుంటారు. ఇలాంటి క్షిపణులను అడ్డుకునే వ్యవస్థ ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశం వద్ద లేదు. అయితే ఇటువంటి అత్యాధునిక హైపర్ సోనిక్ వెపన్స్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. వీటిని ఆర్మీ, నేవి, వాయు సేన కోసం డెవలప్ చేస్తోంది.ఇందులో ఫస్ట్ టైం ఎక్స్టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ ను డిఆర్డిఓ డెవలప్ చేస్తోంది. స్క్రామ్ జెట్ ఇంజన్ తో మాక్- 8 స్పీడ్ ను రీచ్ అయ్యే విధంగా దీనిని డెవలప్ చేస్తున్నారు. ఇది 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న టార్గెట్ లను చేజ్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు 2030 కల్లా వీటిని మన ఆర్మీలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఆయుధాలు మన ఆర్మీకి ఐదు సంవత్సరాల కాలంలో అందుబాటులోకి వస్తాయి. ఇవన్నీ కూడా మన దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయి. అప్పుడు శత్రు దేశాలు మన మీద దాడి చేయాలంటే ఆలోచిస్తాయి. అంతేకాదు బలమైన దేశాల కంటే మనమే ముందు వరుసలో ఉంటాం. అన్నిటికంటే ముఖ్యంగా రక్షణ వ్యవస్థలో అమెరికాతో సమానంగా ఉంటాం. భారత్ ఒకప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉండేది. కానీ, ఇప్పుడు ఎగుమతిచేసే స్థాయికి ఎదిగింది. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక రక్షణ ఎగుమతులు గణనీయంగా పుంజుకున్నాయి. గత దశాబ్దంలో దాని రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగి, 2024?25 నాటికి రూ.23,622 కోట్లకు చేరాయి. పాకిస్తాన్, చైనా, టర్కీల భౌగోళిక రాజకీయ ఒత్తిడి, అమెరికా ఆయుధ సరఫరా ఖాళీలు, ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల్లో రక్షణ ఒప్పందాలపై దృష్టి ఈ విజయానికి దోహదపడ్డాయి.భారత రక్షణ ఎగుమతుల విలువ 2013?14 నాటికి రూ.686 కోట్లు ఉండగా, 2024?25 నాటికి రూ.23,622 కోట్లకు చేరాయి, ఇది 34 రెట్ల వృద్ధిని సూచిస్తుంది. 2014 నుంచి అమలులో ఉన్న మేడిన్ ఇండియా కార్యక్రమం దేశీ ఆయుధాలను, డ్రోన్‌లను సమర్థవంతంగా గుర్తించే సామర్థ్యం, ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యూహాలను నిరోధించే లక్షణం పెంచింది. ఈ రాడార్‌ను సుఖోయ్?30ఎంకెఐ, రఫేల్, తేజస్ వంటి యుద్ధవిమానాలతో అనుసంధానం చేసే అవకాశం ఉంది.అజర్‌బైజాన్?అర్మేనియా మధ్య నాగోర్నో?కరాబాఖ్ సంఘర్షణలో అజర్‌బైజాన్‌కు టర్కీ, పాకిస్తాన్ మద్దతు ఇవ్వడంతో, భారత్ అర్మేనియాకు ఆకాశ్?1ఎస్, పినాకా రాకెట్ లాంచర్లు, స్వాతి రాడార్లు వంటి ఆయుధాలను సరఫరా చేస్తోంది. ఈ సహకారం అజర్‌బైజాన్ యొక్క సైనిక ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, టర్కీ, పాకిస్తాన్‌లపై పరోక్షంగా ఒత్తిడి కలిగిస్తోంది. ఇదే సమయంలో 2025లో మోదీ సైప్రస్ సందర్శన, టర్కీ నియంత్రిత ఉత్తర సైప్రస్‌కు వ్యతిరేకంగా బలమైన దౌత్య సందేశాన్ని ఇచ్చింది. సైప్రస్ భారత్ యొక్క భౌగోళిక రాజకీయ వ్యూహంలో మధ్యధరా, యూరోపియన్ మార్కెట్లకు గేట్‌వేగా మారుతోంది.చైనా?తైవాన్ సంఘర్షణ నేపథ్యంలో, భారత్ తైవాన్‌తో సంబంధాలను బలోపేతం చేస్తోంది. అమెరికా మద్దతుతో, భారత్ తైవాన్‌కు అండగా నిలవడం ద్వారా చైనాకు వ్యూహాత్మక ఒత్తిడి కల్పిస్తోంది, ఇది ఇండో?పసిఫిక్‌లో చైనా ఆధిపత్యాన్ని సవాలు చేస్తుంది. పాకిస్తాన్, చైనా, టర్కీల శత్రుత్వం, అమెరికా ఎగుమతి ఖాళీలు భారత్‌ను స్వదేశీ రక్షణ తయారీ, ఎగుమతులపై దృష్టి పెట్టేలా చేశాయి. మోదీ విదేశీ పర్యటనలు గ్రీస్, అర్మేనియా, సైప్రస్, తైవాన్‌లతో రక్షణ ఒప్పందాల ద్వారా భారత్ యొక్క భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని పెంచాయి.

# ఆనం అసంతృప్తికి కారణం అదేనా

నెల్లూరు, జూలై 9,

ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ అసంతృప్తి నేత మాత్రమేనా? జిల్లాలో తన మాట శాసనం అనుకుంటున్నారా? ఇంకా పాత కాలం నాటి రోజులుగా ఆనం రామనారాయణరెడ్డి భావిస్తున్నట్లుంది. సాక్షాత్తూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఎదుటే మంత్రి నారాయణపై అసంతృప్తిని వెళ్లగక్కి ఆనం రామనారాయణరెడ్డి తన దైన శైలిని ఆయన మరోసారి చాటుకున్నారు. అందుకే సీనియర్ నేతలను పక్కన పెట్టి కొత్త తరం నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావాలన్న టీడీపీ అధినాయకత్వం ఆలోచన కరెక్టే అనిపిస్తుంది. ఈ సీనియర్లు తమదే ఆధిపత్యం కావాలని కోరుకుంటారు. ఫలితంగా పార్టీలో రాజకీయ ఇబ్బందులు తలెత్తక తప్పవు. అందుకే టీడీపీలో క్రమంగా సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారు.. నెల్లూరు నగరంలో నిన్న అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి వీఆర్ హైస్కూల్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. మంత్రి నారాయణ మున్సిపల్ నిధులు వెచ్చించి ఈ పాఠశాలకు మరమ్మతులుచేయించారు. దీంతో వీఆర్ మున్సిపల్ హైస్కూలు అని నామకరణం చేశారు. అందుకు ఆనం రామనారాయణరెడ్డి అభ్యంతరం తెలిపారు. తమ కుటుంబం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా ఉన్న వీఆర్ విద్యాసంస్థలను మున్సిపల్ స్కూలు అని ఎలా నామకరణం చేస్తారని లోకేశ్ ఎదుటే ప్రశ్నించారు. నారాయణ తన శాఖ నిధులతో ఖర్చు చేస్తే పేరు మారుస్తారా? అని నిలదీశారు. అంతేకాదు నారాయణ మున్సిపల్ పాఠశాలలను దత్తత తీసుకుని వాటిని బాగు చేస్తే మంచిదని హితవు పలికారు. ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలతో లోకేశ్ సయితం విస్తుపోయారు ఆనం రామనారాయణరెడ్డి కాంగ్రెస్ లో ఉన్ననాళ్లు మంత్రిగా ఉండి జిల్లాపై ఆధిపత్యాన్ని చెలాయించారు. అయితే 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన టీడీపీలో చేరారు. కానీ ఆ ఎన్నికల్లో గెలవలేకపోయారు. కానీ తనకు ఎమ్మెల్సీ సీటు కూడా ఇవ్వలేదని నాడు టీడీపీని వదిలేశారు. 2019 ఎన్నికలనాటికి వైసీపీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గం నుంచి టిక్కెట్ పొంది విజయం సాధించారు. అయితే జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కలేదు. దీంతో అసంతృప్తికి గురయిన ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు ముందు నుంచే అధికార వైసీపీ ప్రభుత్వంపై తరచూ విమర్శలు చేస్తూ వార్తల్లోకి ఎక్కారు. అంటే మరోసారి పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. గతంలో టీడీపీని వదిలి వెళ్లినా ఆనం రామనారాయణరెడ్డిని చంద్రబాబు నాయుడు తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. ఆనం కుటుంబానికి నెల్లూరులో ఉన్న పేరు ప్రఖ్యాతుల దృష్ట్యా ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకుని ఆత్మకూరు నియోజకవర్గం టిక్కెట్ ను 2024 ఎన్నికల్లో కేటాయించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఆనం రామనారాయణరెడ్డికి మంత్రివర్గంలో చోటు కూడా కల్పించారు. అయితే తనకు ఇష్టంలేని దేవాదాయ శాఖను అప్పగించడం కొంత అసంతృప్తికి గురైన ఆనం అందులోనే ఉంటూ సర్దుకుపోతున్నారు. కానీ నెల్లూరు జిల్లాలో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కాదని ఆనం రామనారాయణరెడ్డి కి మంత్రిపదవి ఇచ్చినా ఆయన తృప్తిపడనట్లే కనిపిస్తుంది.. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ హవా నడుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేశ్ కు నారాయణ సన్నిహితుడు కావడంతో జిల్లా అధికారులు కూడా ఆయనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఆనం రామనారాయణరెడ్డికి ఇబ్బందికరంగా మారింది. తన సొంత జిల్లాలో నారాయణ పెత్తనమేంటన్న అభిప్రాయం ఆయనలో బలంగా ఉన్నట్లుంది. అందుకే లోకేశ్ వేదికపైనే ఉన్నా ఏ మాత్రం సంకోచం లేకుండా విమర్శలు చేయడంతో నెల్లూరు టీడీపీలో విభేదాలు బయటకు భగ్గుమన్నాయి. ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది. ఆనం రామనారాయణరెడ్డి ఎప్పుడూ ఆధిపత్యం కోసమే ప్రయత్నిస్తుంటారని, అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

==========================

# నెల్లూరు లో నేలబారు రాజకీయాలు

నెల్లూరు, జూలై 9,

సింహపురి రాజకీయాలు వేడెక్కాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే నెల్లూరు పాలిటిక్స్ మాత్రం ఇప్పుడు దాడులతో హీటెక్కాయి. నెల్లూరు జిల్లా అంటే ప్రశాంతతకు మారు పేరు. గత కొన్ని దశాబ్దాలుగా అనేక మంది నెల్లూరు నుంచి రాజకీయాల్లో ఎదిగారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం అందుకు విరుద్ధంగా దాడులు జరుగుతున్నాయి. నేతల మధ్య వ్యక్తిగత ఆరోపణలు చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజికవర్గానిదే ఆధిపత్యం. గతంలో ఈ జిల్లా నుంచి ఆనం గోపాల్ రెడ్డి నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి వరకూ ఎంతో హుందాగా రాజకీయాలు నడిచేవి. వ్యక్తిగత విమర్శలకు అసలు చోటుండేవికావు. కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే ఉండేవి. కానీ రాను రాను రాష్ట్ర వ్యాప్తంగా మారుతున్న రాజకీయ పరిణామాలు సింహపురి రాజకీయాలను కూడా మార్చేస్తున్నాయి. హుందాగా రాజకీయాలు చేసిన నేతలు ఇప్పుడు చౌకబారు విమర్శలకు దిగుతున్నారు. అంతేకాదు.. రాజకీయ విమర్శలను పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ఫలితంగా దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. డబ్బు పుష్కలంగా ఉంది. అధికారం కూడా నెల్లూరు రెడ్లకు ఉంది. అయితే అన్నింటికీ మించి నెల్లూరు రెడ్లు రాజకీయాల్లో సంస్కారవంతంగా వ్యవహరిస్తారన్న పేరుంది. అలాంటి నెల్లూరు రాజకీయాలు నేడు నేలబారుకు చేరుకున్నాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిల మధ్య వివాదం చోటు చేసుకుంది.. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై అవినీతి ఆరోపణలను వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేశారు. దానికి కౌంటర్ ఇవ్వడంలో భాగంగా నల్లపురెడ్డి ప్రసన్నకుమార రెడ్డి కొంత ప్రశాంతిరెడ్డిపై వ్యక్తిగత దుర్భాషలకు దిగారు. దీంతో ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడులు జరిగాయి. ఇంట్లో ఫర్నీచర్ ను ధ్వంసం చేశారు. వాహనాలను ధ్వంసం చేశారు. అయితే ఈ దాడులు వేమిరెడ్డి కుటుంబం మాత్రమే చేసిందని నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆరోపిస్తున్నారు. డబ్బు ఉందన్న అహంకారంతో దాడులకు పాల్పడుతున్నారని, తాను ఎక్కడా తప్పు మాట్లాడలేదని, తాను ఆమెపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. ... అయితే నల్లపురెడ్డి ఇంటిపై దాడితో తమకు సంబంధం లేదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. దాడుల సంస్కృతి తమది కాదన్న ఆమె ప్రసన్నకుమార్ వల్ల చాలా మంది బాధపడ్డారన్నారు. వారిలో ఎవరో ఒకరు దాడి చేసి ఉండొచ్చని ప్రశాంతిరెడ్డి చెప్పారు. ఆరోపణలు చేసిన వైసీపీ నేతలకు నాది ఒకటే ప్రశ్న అని, నల్లపురెడ్డి తనపై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు మీ ఇంట్లో మహిళలకు చూపించాలని సవాల్ విసిరారు. నల్లపురెడ్డివ్యాఖ్యలను జగన్ సీరియస్‌గా తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. మొత్తం మీద సింహపురి రాజకీయాలు దాడుల సంస్కృతికి దిగడం ఆందోళనకు గురి చేస్తున్నాయి.

# వేటు పడింది..

తిరుమల, జూలై 9,

టీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఏ.రాజశేఖర్ బాబును ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. తిరుపతి జిల్లా పుత్తూరులోని స్వగ్రామంలో రాజశేఖర్ బాబు ప్రతీ ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంతో టీటీడీ ఉద్యోగిగా ఆయన సంస్థ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని భావించడమేకాక, హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగి అయివుండి భాద్యతారహితంగా వ్యవహరించడం జరిగిందని టీడీపీ తేల్చి?ంది. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు , తక్షణమే సస్పెండ్ చేయడం జరిగిందని టీటీడీ ప్రకటించింది. ఇటీవల టీటీడీలో పని చేస్తూ అన్యమతాన్ని ఆచరిస్తున్న వారిని బయటకు పంపింది. కోరుకున్న వారికి వీఆర్ఎస్ లేకపోతే ఇతర సంస్థల్లోకి డిప్యూటేషన్ మీద పంపించారు. 2025 ఫిబ్రవరి 1న 18 మంది క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ ఉద్యోగులు హిందూ సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసినప్పటికీ, అన్యమత కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. వీకంజకితీ బదిలీ లేదా వీఆర్ఎస్ అవకాశం ఇచ్చారు. వినియోగించుకోకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. టీటీడీలో పని చేసే ఉద్యోగులు ఖచ్చితంగా హిందూ మతాన్ని ఆచరించాలన్న నిబంధన ఉంది. టీటీడీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఏ.రాజశేఖర్ బాబు తిరుపతి జిల్లా పుత్తూరులో ప్రతి ఆదివారం స్థానిక చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నాడనే సమాచారం అందింది. ఓ భక్తుడు ఆయన చర్చి ప్రార్థనల్లో పాల్గొంటుండగా ఫొటోలు, వీడియోలు తీసి టీటీడీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన అధికారులు రాజశేఖర్ బాబును సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. 2007లో టీటీడీ నిర్వహించే లేదా ఆర్థికంగా సహాయపడే సంస్థలలో హిందువులను మాత్రమే నియమించాలని నిర్ణయించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఒక హిందూ మత సంస్థగా ఉండాలని, అన్యమత ఉద్యోగులు దీనిలో పనిచేయకూడదని స్పష్టం చేస్తున్నారు.టీటీడీలో పని చేస్తూ హిందువులుగా చెప్పుకుని చర్చిలకు వెళతున్న వారితోనే అసలు సమస్య వస్తోంది. తమ మతాన్ని అంగీకరించి.. టీటీడీలో కాకుండా డిప్యూటేషన్ పై ఇతర శాఖలకు వెళ్లేందుకు వారు ఆసక్తి చూపించడం లేదు. అదే సమయంలో.. తమ మత భావనను మార్చుకోవడం లేదు. హిందూ మతం కన్నా ఇతర మతాలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. వీరు.. తిరుమలలో.. అన్యమత ప్రచారానికి కారణం అవుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే టీటీడీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనుకుంటోంది. కానీ వీరిలో పెద్దగా ఎవరూ పట్టుబడటం లేదు. రాజశేఖర్ బాబు లాంటి వారిపై ఫిర్యాదులు వస్తేనే చర్యలు తీసుకుంటున్నారు.

# కర్నూలు జిల్లాల్లో టీడీపీ ఆగమాగం...

కర్నూలు, జూలై 9,

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వర్గపోరుతో టీడీపీ ఆగమాగం అవుతోందట. ఓవైపు.. ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తెలుగుదేశం పార్టీ తీసుకెళుతున్న వేళ.. ఉమ్మడి జిల్లాలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయట. ఆత్మకూరు ఘటన మరవకముందే.. ఆలూరు తగాదా పెరిగి పెద్దదైంది. దీంతో.. జిల్లా టీడీపీలో ఏం జరుగుతోంది అన్న టెన్షన్ నెలకొందట తెలుగు తమ్ముళ్లలో. ఆలూరులో మూడు వర్గాలుగా తెలుగు తమ్ముళ్లు. ఆలూరులో తెలుగు తమ్ముళ్లు మూడు వర్గాలుగా విడిపోయారా అంటే అవునన్న వాదన బలంగా విన్పిస్తోంది. పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం చేపట్టినా తమ తమ వర్గాలుగా కొన్నింటిలో పాల్గొంటూ.. మరికొన్నింటిలో జాడ లేకుండా పోతున్నారట తెలుగుదేశం నాయకులు. అవును.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆలూరు రాజకీయం ఎప్పుడూ హాట్‌హాట్‌గా, హాట్ టాపిక్‌గా మారుతూనే ఉంటుంది. నేతల మధ్య విభేదాలు, సహకారం అందించుకోకపోవడం ఇక్కడ సర్వసాధారణంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలుగు తమ్ముళ్ల మధ్య తెగని పంచాయితీలు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో తెలుగు తమ్ముళ్ల మధ్య పంచాయితీలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా గడప గడపకూ అంటూ టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు వెళ్తున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుంటున్నారు. అయితే.. ఇలాంటి కార్యక్రమం పక్కన పెట్టి జిల్లాలోని టీడీపీ నేతలు ఎవరికి వారే వర్గాలుగా విడిపోయి గొడవలకు దిగుతుండడం అధిష్టానానికి తలనొప్పిగా మారిందట. నంద్యాల జిల్లా ఆత్మకూరులో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం అనే మాట విన్పిస్తోంది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నట్లుగా పరిస్థితి మారడం హాట్ టాపిక్‌గా మారింది. ఓ దశలో బుడ్డా అనుచరులు ఏరాసు ఇంటిపై దాడికి దిగడంతో వర్గ పోరు తారస్థాయికి చేరింది. చివరకు చేసేదేమీ లేక జరిగిన ఘటనను మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారట ఎంపీ బైరెడ్డి శబరి. ఆలూరులోనూ రచ్చకెక్కిన వర్గపోరు. ఈ తగాదా మర్చిపోకముందే ఆలూరులోనూ ఇదే మాదిరిగా వర్గపోరు రచ్చకెక్కింది. ఆలూరు నియోజకవర్గం ఆస్పరిలో సుపరిపాలన కార్యక్రమాన్ని చేపట్టారు పార్టీ సీనియర్ నేత బస్తిపాటి నాగరాజ్. అయితే.. ఆలూరు ఇంఛార్జ్ వీరభద్ర గౌడ్ లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని సొంత పార్టీ నేతలే ప్రోగ్రాంను అడ్డుకోవడం వివాదాస్పదమైంది. చివరకు ఈ విభేదాలు మరింత ముదరడంతో పార్టీ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగించే నేతలపై చర్యలు ఉంటాయని చెబుతూ వీరభద్రగౌడ్‌పై వేటు వేసింది అధిష్టానం. ఆలూరు ఇంఛార్జ్‌గా ఆయన్ను తప్పిస్తూ నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇంఛార్జ్ ఒకరుంటే.. ఎమ్మెల్యే టికెట్ మరొకరికి. వాస్తవానికి ఆలూరులో టీడీపీ రాజకీయం ఎప్పుడూ భిన్నంగానే ఉంటుంది. ఇక్కడ ఎప్పుడూ మూడు వర్గాలుగా పార్టీ కన్పిస్తుంది. నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఒకరిని నియమించే పార్టీ అధిష్టానం.. ఎన్నికల నాటికి మరో వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తుండడమే ఇందుకు కారణమని స్థానికంగా ఉండే లీడర్లు, కేడరే చెబుతుంటారు. ఈ అంశమే పార్టీకి.. నియోజకవర్గంలో పెద్ద మైనస్‌గా మారుతోందట. పార్టీకి ఇబ్బందిగా మారుతోందంటున్న తమ్ముళ్లు. కూటమి హవా బలంగా వీచిన 2024 ఎన్నికలనే తీసుకుంటే.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాల్లో 12 చోట్ల తమ్ముళ్లే విజయభేరి మోగించారు. కానీ, ఆలూరులో మాత్రం స్వల్ప మెజార్టీతో వైసీపీ అభ్యర్థి విరూపాక్షి విజయం సాధించారు. ఇందుకు కారణం టీడీపీ అభ్యర్థిగా నాటి ఎన్నికల్లో పోటీ చేసిన విరభద్రగౌడ్‌కు మాజీ ఇంఛార్జ్‌ల నుంచి సరైన మద్దతు లేకపోవడమేనట. గతంలో నెలకొన్న పరిస్థితులను ఓసారి పరిశీలిస్తే.. 2014 ఎన్నికలకు ముందు ఆలూరు ఇంఛార్జ్ బాధ్యతలు వైకుంఠం కుటుంబానికి అప్పగించింది పార్టీ అధిష్టానం. కానీ, తీరా ఎలక్షన్ల నాటికి వీరభద్రగౌడ్‌కు టికెట్ కేటాయించారు టీడీపీ అధినేత. దీంతో.. వైకుంఠం ఫ్యామిలీ ఆ ఎన్నికల్లో వీరభద్ర గౌడ్‌కు సపోర్ట్ చేయలేదు. ఆ తర్వాత వీరభద్ర గౌడ్‌కు ఇంఛార్జ్ పదవి అప్పగించాక.. 2019లో కోట్ల సుజాతమ్మకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ఇక, కోట్ల సుజాతమ్మ ఇంఛార్జ్ అయిన తర్వాత 2024లో వీరభద్ర గౌడ్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించింది టీడీపీ అధిష్టానం. దీంతో.. ఎమ్మెల్యేగా ఎవరికి అవకాశం ఇచ్చినా అప్పటి వరకు ఇంఛార్జ్‌గా ఉన్న వాళ్లు సహకరించకపోవడంతో సమస్యలు తప్పడం లేదట. ఆలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేసులో రెండు కుటుంబాలు నిలిచాయన్న ప్రచారం. తాజా పరిణామాలతో అధిష్టానానికి విజ్ఞప్తులు చేస్తున్నారట తెలుగు తమ్ముళ్లు. నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఎవరు ఉంటారో.. వారికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని లేదంటే కేడర్‌లో విభేదాలు తలెత్తుతాయని చెబుతున్నారట. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఎవరిని నియమిస్తారన్న టాక్ నడుస్తోంది. అయితే.. ఆలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేసులో ప్రస్తుతం రెండు కుటుంబాలు నిలిచాయన్న ప్రచారం జరుగుతోంది. ఒకటి కోట్ల కుటుంబం అయితే.. మరోటి వైకుంఠం కుటుంబం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కోట్ల కుటుంబానికి గట్టి చరిత్రే ఉంది. ఈ ఫ్యామిలీ నుంచి వచ్చిన కోట్ల సుజాతమ్మ ప్రజలతో, పార్టీ నేతలతో సత్సంబంధాలు మెయింటెన్ చేస్తూ తమ మార్కు రాజకీయాలను నడుపుతుంటారన్న పేరు తెచ్చుకున్నారు. ఇక, వైకుంఠం ఫ్యామిలీ నుంచి వచ్చిన మహిళా నేత జ్యోతి సైతం నియోజకవర్గంలో మంచి గుర్తింపు సాధించారు. మరి.. వీరిద్దరిలో ఎవరికి ఛాన్స్ దక్కుతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో ఈ రెండు కుటుంబాల నేతలను కాదని ఇంకెవరికైనా నియోజకవర్గ ఇంఛార్జ్ పదవి అప్పగిస్తారా అన్న చర్చ సైతం నడుస్తోంది

=============

# సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. రాజేష్

సిద్దిపేట

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కె. రాజేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సి పి అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రసన్న కుమార్ రెడ్డి హత్యకు కుట్ర

నెల్లూరు

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డినీ చంపాలని కుట్ర చేశారని వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. నల్లపరెడ్డి ఇంటిమీద దాడి తో నెల్లూరు జిల్లా ఉలిక్కిపడింది. ఫ్యాక్షన్ ప్రాంతంగా నెల్లూరును వేమిరెడ్డి దంపతులు ఈ ఘటనతో మార్చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రణాళికాబద్ధంగా ఒకరి తరువాత ఒకరిపై కేసులు,దాడులు జరుగుతున్నాయి. దాడి ఘటన నేపథ్యంలో నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని కోరామని అన్నారు.

ప్రశాంతమ్మ నిన్న చేసిన వ్యాఖ్యల్లో అనేక తేడాలు ఉన్నాయి... ఆమె వ్యాఖ్యలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. – ప్రసన్న ను చంపాలనే లక్ష్యంతోనే దాడి చేసినట్లు ప్రశాంతమ్మ మాటలను బట్టి అర్థం అవుతోంది. దీనిపై ఎల్లో మీడియా కూడా ఏమాత్రం పొసగని వార్తలు ప్రసారం చేసింది. ఇంట్లోవాళ్లను భయబ్రాంతులకు గురి చేసేలా ఈ దాడులు జరిగాయి. ప్రసన్న తనకు తానే దాడులు చేయించుకున్నారని ప్రశాంతమ్మ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

సీసీ ఫుటేజీని పరిశీలిస్తే ప్రసన్నను అంతం చేయాలనే లక్ష్యం కనిపిస్తోంది. పోలీసులు వెళ్లే సమయానికి దుండగులు విధ్వంసం చేస్తుంటే కనీసం ఒకరిని కూడా పట్టుకోలేదు... ఇది నల్లపరెడ్డికి అంతం చేయాలనే కుట్రగా భావిస్తున్నాం. దీనిపై పవన్ ట్వీట్ చేయడం సిగ్గుచేటు. ఆయన ఇంట్లో మహిళలు లేరా... వాళ్ళని కూడా బెదిరిస్తే చూస్తూ ఊరుకుంటారా. దాడి సమయంలో శ్రీనివాసులురెడ్డి సతీమణి ఉంటే ఆమెని కూడా బెదిరించారు. రాజకీయాల్లో ఆదర్శంగా నిలిచిన నల్లపరెడ్డి కుటుంబానికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. టీడీపీ కన్వీనర్లు,నాయకులే దాడులు చేస్తే వారిని అరెస్టు చేయకుండా.. ప్రసన్నపై కేసులు పెట్టడం దారుణం. వేమిరెడ్డి దంపతులతో పాటు, దాడికి పాల్పడిన వారిపై కేసులు ఎందుకు పెట్టరు... కుట్రదారులపై హత్యాయత్నం కేసు పెట్టాలి. గతంలో రోజాను ఇంకా చాలామంది వైసీపీ మహిళలపై తప్పుగా మాట్లాడలేదా... మరి అప్పుడు మేము దాడులు చేయలేదు. నెల్లూరులో ఇలా దాడులు చేయడం చాలా దారుణం... కూటమి ప్రభుత్వం వచ్చింది ఇందుకేనా. ప్రసన్నపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది ప్రశాంతమ్మ.... ప్రశ్నిస్తే ఆయనపై దాడులు చేసి చంపాలని కుట్రలు చేస్తారా. – ప్రశాంతమ్మకు గౌరవించడం రాదా... ఎలా మాట్లాడాలి అనే సంస్కారం లేదా.– ప్రసన్నపై ఎలాగైతే కేసులు పెట్టారో వేమిరెడ్డి ఖీ దంపతులపై కూడా కేసులు కట్టాలని అయన అన్నారు.

34: అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా!!

## ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్

మోదీ స్పూర్తితోనే ఈ సైకిళ్ల పంపిణీవిద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్.నేనూ మీలాగే పేదరికం నుండి వచ్చిన వాడినేతిండికి ఎన్నో ఇబ్బందులు పడ్డా,మా అమ్మానాన్న ఎంతో కష్టపడి మమ్ముల్ని పెంచారుకష్టపడి ఈ స్థాయికి వచ్చిన.మీరు కూడా మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకోండితల దించుకుని చదవండి తల ఎత్తుకునేలా ఉన్నత స్థానాల్లోకి వెళ్తారు.నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయిపిల్లలపై నాపై చూపుతున్న అభిమానానికి ఏమిచ్చి రుణం తీర్చుకోను?నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తావిద్యార్థులందరికీ మోదీ కిట్స్ కూడా అందిస్తా.సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికేంద్ర మంత్రిని సత్కరించిన ఎమ్మెల్సీ కొమరయ్య,మూకుమ్మడిగా బండి సంజయ్ కు ముందస్తుగా హ్యాపీ బర్త్ డే శుభాకాంక్షలు చెప్పిన విద్యార్థులు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా సైకిళ్ల పంపిణీబండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం.నెలరోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సైకిళ్ల పంపిణీని పూర్తి చేయనున్న సంజయ్సైకిళ్లపై రయ్ రయ్ వెళుతూ ఎంజాయ్ చేసిన విద్యార్థులు:అంబేద్కర్ స్టేడియం నుండి ప్రతిమా చౌరస్తా వరకు సైకిల్ తొక్కుకుంటూ జై బండి సంజయన్న అంటూ నినదిస్తూ వెళ్లిన విద్యార్థులు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

# పవన్ ధీమా వెనుక...

కాకినాడ, జూలై 9

చిన్నచిన్న ఇబ్బందులు ఉన్నా.. సర్దుకోవాలి..కలిసి పోవాలి..! ఇలా ఒకదాని వెంట మరోటిగా తూటాల్లాంటి మాటలతో సొంత నేతలకు హితబోధ చేశారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇదే సమయంలో ప్రత్యర్థికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎలా వస్తారో మేమూ చూస్తామంటూ సవాల్ చేశారాయన. ఈ కామెంట్లపైనే ఇప్పుడు ఏపీలో జోరుగా చర్చ సాగుతోంది. పవన్ వ్యాఖ్యల వెనుక మతలబేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కీలక వ్యాఖ్యలు చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్. నాకు కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది. ఇది ఓ పాపులర్ సినిమాలో పవన్ కల్యాణ్ చెప్పిన డైలాగ్. అచ్చం ఇదే మాదిరిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడే ప్రతి మాటకూ ఓ లెక్క ఉంటుంది. వినే వాళ్లు, చూసే వాళ్లు అది తెలుసుకోవాలి అంతే. లేటెస్ట్‌గా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్.. మరోసారి అత్యంత కీలకమైన కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి పార్టీలను ఉద్దేశించి ఆయన చేసిన కామెంట్లే ఇప్పుడు పొలిటికల్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారాయి. కూటమి పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయంటూ.. ఓవైపు కూటమి పార్టీలకు చెందిన నేతల మధ్య మనస్పర్థలు, అసంతృప్తులు కొనసాగుతున్నాయని విపక్ష వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పైకి కలిసి ఉన్నట్లుగా చెప్పుకుంటున్న కూటమి పార్టీలు.. కొన్నిచోట్ల లోలోన కత్తులు దూసుకుంటున్నాయని సెటైర్లు వేస్తున్నారు. జనసేన, బీజేపీ నేతలకు కూటమిలో పెద్దగా ప్రాధాన్యం లేదని ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు. అంతెందుకు ఏపీలో కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకున్న వేళ.. గడపగడపకూ టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు వెళుతున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్నారు. కానీ, జనసేన, బీజేపీ నేతలు మాత్రం ఎక్కడా వీటిల్లో పాల్గొనడం లేదు. దీనిపైనా ప్రత్యర్థి వైసీపీ విమర్శల బాణాలు ఎక్కుపెడుతోంది. సరిగ్గా ఇలాంటి వేళ.. ప్రకాశం జిల్లా పర్యటనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రత్యర్థి పార్టీ నేతల కామెంట్లకు కౌంటర్లు వేశారు. ఇదే సమయంలో కూటమి పార్టీలకు కొన్ని సూచనలు చేశారాయన. ఏపీలో కూటమి పాలన 15 ఏళ్లైనా సాగాలన్న పవన్. ఏపీలో కూటమి పాలన కనీసం 15 ఏళ్లపాటైనా సాగాలని ఆకాంక్షించారు పవన్ కల్యాణ్. అప్పుడే ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సరిగా చేరతాయన్నారు. ఈ క్రమంలోనే కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగడం ఎంతో అవసరం అంటూ హితబోధ చేశారు పవన్. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీలు కలిసి పోటీ చేసినప్పుడు చిన్నచిన్న అసంతృప్తులు సహజమన్నారాయన. అందుకే ఏ పార్టీనీ తక్కువగా అంచనా వేయొద్దని సూచించారు పవన కల్యాణ్. పిడికిలిలా కూటమి ముందుకు సాగాలన్న పవన్. అన్ని వేళ్లూ ఒకేలా ఉండవన్నారు జనసేన అధినేత. అయినా సరే ఏ వేలి బలం ఆ వేలుకు ఉంటుందన్నారు. అందుకే పిడికిలిలా ముందుకు సాగాలన్నారు. ఇక్కడ కూటమి అంటేనే ఓ పిడికిలి అంటూ మూడు పార్టీల కార్యకర్తలకు హితబోధ చేశారు పవన్. ఎన్ని సమస్యలు, ఇబ్బందులు వచ్చినా రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగడం తప్పనిసరి అన్నారు పవన్. ఇదే సమయంలో తనకు పాలనలో ఏ మాత్రం అనుభవం లేదన్నారు. కానీ, గట్టిగా పోరాడే ధైర్యం మాత్రం ఉందన్నారు పవన్. కూటమిలో టీడీపీ అధినేత చంద్రబాబు లేకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇంత ప్రణాళికా బద్ధంగా నడిపించడం కష్టమంటూ చెప్పుకొచ్చారాయన. కొట్టుకోమని అధికారం ఇవ్వలేదంటూ హితబోధ. కష్టపడమని, సమస్యలు పరిష్కరించమని కూటమి పార్టీలకు ప్రజలు అధికారం ఇచ్చారన్నారు పవన్. అంతేకాని కొట్టుకోమని కాదంటూ సుతిమెత్తగానే ఘాటైన హెచ్చరికలు చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తా, నాయకుడు గుర్తు పెట్టుకోవాలని సూచించారు జనసేన అధినేత. తనకు జనసేన సంక్షేమం, కూటమి సంక్షేమం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యమని తెగేసి చెప్పారు పవన్. తద్వారా పరిస్థితులు ఎలా ఉన్నా.. కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగాల్సిందేనన్న సందేశం ఇచ్చారన్న అభిప్రాయం గట్టిగా విన్పిస్తోంది. 2029లో ఎలా అధికారంలోకి వస్తారో చూస్తామంటూ.. సవాల్. కేవలం కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులకు హితబోధ చేయడమే కాదు.. ప్రత్యర్థి పార్టీకి గట్టి వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. రౌడీయిజానికి, గూండాయిజానికి భయపడితే రాజకీయం చేస్తామా అంటూ ప్రశ్నించారాయన. మేం అధికారంలోకి వస్తే అంటూ వైసీపీ నేతలు చెబుతున్నారని.. అసలు 2029లో వైసీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామంటూ సవాల్ విసిరారు పవన్ కల్యాణ్ .మొత్తంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు విశ్లేషిస్తే.. కూటమిగా కలిసి కట్టుగా సాగాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ సాగాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాదు.. ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న తాను ఆ దిశగా ఎప్పుడూ కృషి చేస్తూ ఉంటానన్న సంకేతాలను మరోసారి బలంగా పంపారన్న కామెంట్లు విన్పిస్తున్నాయి.

# వల్లభనేని వంశీకి ఏమైంది...

విజయవాడ, జూలై 9, (

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. తీవ్ర అస్వస్థతతో విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చేరారు. కొద్ది రోజుల కిందటే ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 135 రోజులపాటు ఆయన జైల్లో గడపాల్సి వచ్చింది. ఆ సమయంలోనే పలుమార్లు అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి ఆసుపత్రులకు తీసుకొచ్చి చికిత్స అందించేవారు. ఇప్పుడు బెయిల్ పై వచ్చిన ఆయన మరోసారి అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు.ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఏపీ పోలీసులు హైదరాబాదుల ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై 11 కేసులు నమోదు చేశారు. అనేకసార్లు ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎప్పటికప్పుడు బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురయ్యేవి. ఎట్టకేలకు ఈనెల 2న ఆయనకు బెయిల్ లభించింది. దీంతో ఆయన బయటకు వచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆ మరుసటి రోజున భార్యతో కలిసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అటు తరువాత మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని వల్లభనేని వంశీని పరామర్శించారు. ఇంతలోనే ఆయన అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రిలో చేర్పించారు.

నట రత్నాలు, నట శేఖర లు ఎక్కడో వుండరు,మన చుట్టూ గన్నవరం గాండు, గుడివాడ గుట్కా రూపాల్లో తిరుగుతూ వుంటారు..వాడు ఆరోగ్యం బాగోపోతే హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకోవాలి కానీ,


వీడియోలు తీసి సోషల్ మీడియా లో పెట్టి డ్రామా లు ఎందుకు?

వల్లభనేని వంశీ మోహన్ దూకుడుగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఈ ఎన్నికల్లో గన్నవరం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి నియోజకవర్గానికి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన విదేశాలకు వెళ్లిపోతారని ప్రచారం జరిగింది. ఇంతలోనే పాత కేసులను తిరగదోడుతూ ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టు కూడా చేశారు. దాదాపు 135 రోజులపాటు వంశీ జైల్లోనే గడపాల్సి వచ్చింది. వాస్తవానికి గతంలో కూడా వల్లభనేని వంశీ మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే జైల్లోకి వెళ్లిన తరువాత అనారోగ్యం మరింత తీవ్రమైంది. ఇప్పుడు బయటకు వచ్చినా ఆ ప్రభావం ఇంకా కనిపిస్తోంది.

# ఆగస్టు 14 నుంచి ఫ్రీ బస్సు కండిషన్స్ అప్లై

కర్నూలు, జూలై 9,

ఏపీలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణానికి సంబంధించి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే గత కొద్ది రోజులుగా అధ్యయనాలు, కసరత్తులు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఎట్టకేలకు ప్రారంభించేందుకు సిద్ధపడింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఉచితం అనేది కాకుండా.. జిల్లాలకు పరిమితం చేయడంతో మహిళలు ఇప్పుడు షాక్ కు గురవుతున్నారు. స్వయంగా సీఎం చంద్రబాబు ఈ ప్రకటన చేయడంతో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. కర్ణాటక తో పాటు తెలంగాణ మాదిరిగా కాకుండా ఏపీలో కేవలం జిల్లాలకే పరిమితం చేయడం విశేషం.కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ప్రయాణానికి సంబంధించి.. అధ్యయనానికి క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రులతో కూడిన బృందం కర్ణాటకలో ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించి అధ్యయనం చేసింది. ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చింది. ఈ ఏడాది నుంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఉచిత ప్రయాణ పథకం పట్టాలు ఎక్కించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కానీ జిల్లాల వరకే ఈ పథకం పరిమితం చేయడం మాత్రం విమర్శలకు తావిస్తోంది.ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని




భావిస్తున్నారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లుతూ చంద్రబాబు జిల్లాలకు ఈ ఉచిత ప్రయాణ పథకం పరిమితం చేయడం విశేషం. దీనిపై విపక్షాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.అయితే, ఈ ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలకు మాత్రమే పరిమితమని క్లారిటీగా చెప్పేశారు. జిల్లాలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని సీఎం తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ఒకటి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం ప్రారంభిస్తారని భావించారు. కానీ, దీని సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లపై ప్రభుత్వం అధ్యయనం జరిపి.. పథకాన్ని పక్కగా అమలుచేయడానికి ప్రణాళిక వేసింది. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణ పథకంపై విదివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది.

# రాజధాని అమరావతి నిర్మాణ స్పూర్తితో తుడా ను అభివృద్ధి చేస్తున్నాము.. తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబులు అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి శ్రమలో భాగం పంచుకోవాలన్న సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి తుడా పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తుడా పరిధిలో లేవుట్ అప్రూవల్, భవన నిర్మాణాల అనుమతులు, అమలు తదితర అంశాల పై గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర చరిత్రలో మొదటిసారి 4 మున్సిపాలిటీలు, 9 నియోజకవర్గాలు, 39 మండలాల ఎంపిడిఓ లు , 1100 పైగా గ్రామపంచాయతీల కార్యదర్సులకు అవగాహన సదస్సు బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సురేష్ నాయుడు, మున్సిపల్ డిప్యూటీ సిటీ ప్లానర్ మహబూబ్ ఖాన్,తుడా సెక్రటరీ శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుడా సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవీ కుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ పరిధిలో కార్యదర్శులు అక్రమ లేఅవుట్లు ఎలా గుర్తించాలి, ఎలా అనుమతులు ఇవ్వాలి. భవన నిర్మాణాల అనుమతులు తదితర అంశాలను కులం కుశంగా వివరించారు. అదేవిధంగా పంచాయితీ కార్యదర్సుల అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి నగరానికి శ్రీవారి దర్శనర్థం ప్రతిరోజూ లక్షలాదిమంది ప్రజలు వస్తున్నారని వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని సంతోషంగా తిరిగి వెళ్ళేవిధంగా అన్ని సౌకర్యాలు తుడా కల్పిస్తుందని స్పష్టం చేశారు. అఖీఅం పరిధిలో రాజధాని అమరావతి నిర్మాణం సరవెగంగా జరుగుతోంది దానిని స్పూర్తిగా తీసుకోని తుడా పరిధిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మంత్రి లోకేష్ గారు కట్టపడుతున్నారని వారి కష్టంలో భాగం కావాలన్న సంకల్పంతో తుడా అభివృద్ధికి కష్టపడుతున్నామన్నారు. గత పాలకులు తుడాను భ్రష్టుపట్టించారాని మండిపడ్డారు. తాను తుడా ఛైర్మెన్ అయ్యాక తుడా ను గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు,రోడ్లు, డ్రైన్లు, కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడానికి తుడా కృషి చేస్తుందని చెప్పారు. అక్రమ లేవుట్స్ వలన క్రైమ్ రేటు పెరుగుతోందని, ప్రజలు అక్రమ లేఔట్స్ లో స్థలాలు కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శులు లేవుట్, భవన నిర్మాణాల అనుమతులు వాటి అమలు, తుడా నియమ నిబంధనలు తెలుసుకొని తుడా అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. గ్రామపంచాయతీలు, మండలాలు,జిల్లాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని వారి హోదాకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకుంటామన్నారు.తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ జీవోలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని అమలు చేయాలని కోరారు. తుడా కు అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్ ను పూరిస్తామని చెప్పారు. తుడా భివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని కోరారు.

## మహిళల కోసం త్వరలో అధినేత్రి వర్క్‌షాప్: పిసిసి చీఫ్

హైదరాబాద్

మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంచడానికి త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. మహిళలను లీడర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చట్టసభల్లో వాళ్లకు సీట్లు పెరగనున్నాయని అన్నారు. త్వరలో అధినేత్రి వర్క్‌షాప్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

## విద్యార్థులను సొంత పిల్లలగా భావించాలి కలెక్టర్ హైమవతి

సిద్దిపేతనేను ఒకప్పుడు టీచర్ నే. విద్యార్థులను సొంత పిల్లగా భావించాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కంకర, ఇసుక, రాడ్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం తొగుట జడ్పీ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూ ను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించ్చిందని నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

# భలే చౌక బేరం... సగానికి కార్లు...

న్యూఢిల్లీ, జూలై 9, (

ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు. ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు. కోర్టు ఆదేశాల తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఈ పాత వాహనాలకు ఇంధనం పోయడంపై కూడా నిషేధం విధించింది. అంటే, జూలై 1 నుంచి ఈ వాహనాలు రోడ్లపైకి రాకూడదు. అయితే, వ్యాపారులు, సామాన్య ప్రజలు దీనిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్ ను ఈ ఆంక్షలను తొలగించమని కోరింది. అయినప్పటికీ వ్యాపారులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు తమ పాత కార్లను కేవలం పావు వంతు ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని అక్కడ వ్యాపారులు చెబుతున్నారు. ఉదాహరణకు, గతంలో రూ.6-7 లక్షలకు అమ్ముడైన లగ్జరీ సెకండ్ హ్యాండ్ కార్లు ఇప్పుడు రూ.4-5 లక్షలకు కూడా అమ్ముడుపోవడం కష్టంగా మారిందని తెలిపారు. పాత వాహనాలను సాధారణంగా పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటారు. కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల కొనుగోలుదారులు కూడా బేరం ఆడుతున్నారు. ఎందుకంటే వారికి ఢిల్లీలో ఉన్న పరిస్థితి గురించి తెలుసు. కరమ్ బాగ్, ప్రీత్ విహార్, పీతంపుర, మోతీ నగర్ వంటి ప్రాంతాల్లో 1000 మందికి పైగా వ్యాపారులు సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యాపారులకు భారీ నష్టాలు వస్తున్నాయి.

వ్యాపారులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీ నుంచి పాత వాహనాలను వేరే రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఈ సర్టిఫికేట్ తప్పనిసరి. గతంలో ఈ ప్రక్రియ సులువుగా ఉండేది.. కానీ ఇప్పుడు ఆలస్యం, టెక్నికల్ సమస్యలు పెరిగాయి. మొత్తం మీద, పాత వాహనాలపై పెట్టిన ఆంక్షలు ఢిల్లీ సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి.

# ఏఐ ఆధారిత స్ట్రైకర్ మాకో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ను ప్రారంభించిన కేర్ ఆసుపత్రి

హైదరాబాద్

వైద్య రంగంలో మరో ముందడుగు కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీ వారు అత్యాధునిక ఏఐ ఆధారిత స్ట్రైకర్ మాకో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ను ప్రారంభించారు.. ఇది తెలంగాణలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్సలకు ఒక కొత్త సూచకం... ఈ సాంకేతికతను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మరియు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా లతో కలిసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అశోక్ రాజు గొట్టెముక్కల, డాక్టర్ వాసుదేవ జువ్వాడి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ శరత్ బాబు ఇతర సీనియర్ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకొ రోబో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స వల్ల రోగులు త్వరగా కోలుకుంటారన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్ అధునాతన సాంకేతికతను తీసుకురావడంలో, రోగుల అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంలో తన నిబద్ధతను చూపుతోందన్నారు... రోగులకి మెరుగైన ఫలితాలు అందించడంలో, మరియు వైద్యరంగంలో ఉన్నత ప్రమాణాలను స్థాపించడంలో కేర్ హాస్పిటల్స్ చేస్తున్న కృషిని అభినందించారు... ఇది ముఖ్యంగా మొత్తం మోకాలి, పాక్షిక మోకాలి, తుంటి మార్పిడి శస్త్రచికిత్సలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల రోగులు త్వరగా కోలుకోవచ్చు, నొప్పి తక్కువగా ఉంటుంది, అలాగే మంచి దీర్ఘకాలిక ఫలితాలు అందుతాయన్నారు... ఆరోగ్యరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ కీలకంగా మారుతున్నాయని, ఏఐ, రోబోటిక్స్ ఇక భవిష్యత్ సాంకేతికత కాదు ఇవే ఇప్పుడు జరుగుతున్న యథార్థం. ఇవి ఖచ్చితమైన వైద్యం, శస్త్రచికిత్సా విధానాలను ఆచ్యర్య పరిచే దిశగా వేగంగా మార్పులు తీసుకొస్తున్నాయని తెలిపారు... భవిష్యత్తులోనూ రోబోటిక్స్, ఏఐ సహాయంతో మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులు, వైద్యులకు సహకరించడం మా లక్ష్యం అని చెప్పారు.

==============================

# అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సర్దుబాటు అంతు లేకుండా పోతున్న ఇసుక మాఫియా

విజయవాడ, జూలై 9,

ఏపీలో వ్యవస్థీకృత దోపిడీ జరుగుతోందా? అంతా కలిసి కానిచ్చేస్తున్నారా? బహిరంగంగా విమర్శలు చేసుకొని.. పరోక్షంగా సహకారం అందించుకుంటున్నారా? నీకింత నాకింత అంటూ వాటాలు వేసుకొని దోపిడీకి తెర తీశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. అన్ని రకాల వ్యవస్థలు, పాలసీలు గాడిలో పడ్డాయి. అదే సమయంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సర్దుబాటు కూడా సవ్యంగా సాగిపోతున్నట్లు తెలుస్తోంది. మద్యం, ఇసుక, మట్టి.. ఇలా అన్ని రకాల మాఫియాలు కోరలు చాస్తున్నాయి. కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నాయి. రోజువారి ఆదాయం, కమిషన్లతో వందల కోట్ల రూపాయలు పక్కదారి పడుతుంది. ఎవరున్నా ఏం గర్వకారణం అంటూ తతంగం సాగుతోందిఏపీలో దోపిడి పార్ట్నర్స్ కొనసాగుతోందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. సాధారణంగా రాజకీయ నేతలకు అనుచరులు, ఆప్తులు, బంధువులు ఉంటారు. వారికి ఆ నేత ప్రాధాన్యం ఇస్తుంటారు. కానీ ఇప్పుడు కొత్త రిలేషన్ పుట్టుకొచ్చింది. అదే ప్రాణం కంటే మించి మారిపోయింది. డబ్బులు ఊరికే రావన్న ఓ ప్రకటన చూసి స్ఫూర్తి పొందారు నేతలు. తెర ముందు కొట్టుకుందాం.. తెర వెనుక పంచుకుందాం అన్న మాదిరిగా చేతులు కలిపారు. కోట్లు కొల్లగొడుతున్నారు. బయటకు మాత్రం స్ఫూర్తిదాయకమైన మాటలతో గడుపుతున్నారు. నా పేరిట ఒక్క కంపెనీ అయినా ఉందా.. ఒక్క మద్యం దుకాణం అయినా ఉందా అంటూ తేలికపాటి మాటలు చెబుతున్నారు. తెర వెనుక బినామీలను పెట్టి.. వేమున్నాం గో హెడ్ అంటూ ప్రోత్సహిస్తున్నారు. జగన్ హయాంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపింది. ప్రభుత్వ పెద్దలే దోపిడీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల చేతికి మద్యం షాపులు వెళ్లాయి. కానీ గతం మాదిరిగా మద్యం వ్యాపారులు మాత్రమే ఈ దుకాణాలు నడపడం లేదు. తెర వెనుక ఎమ్మెల్యేలు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. పెట్టుబడి పెట్టేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు.. ప్రతిపక్ష నేతలు ఫండింగ్ ఇచ్చారు. ఇది అన్ని చోట్ల బాహటంగానే కనిపిస్తోంది. కానీ మీడియా ముందు.. వివిధ వేదికల వద్ద మాత్రం రాజకీయంగా వారు విభేదించుకుంటున్నారు. కానీ వ్యవస్థీకృత దోపిడీ విషయంలో మాత్రం పరస్పరం సహకారం అందించుకుంటున్నారు. తెలుగు నాట ఏ ప్రాంతంలో చూసిన ఇది కనిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలో మాత్రం ఈ దోపిడీ రోజురోజుకు విస్తృతం అవుతోంది. ఒక్క మద్యం కాదు.. మట్టి, ఇసుక మాఫియ కు అంతులేకుండా పోతుంది. నదుల్లో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పేరుకే ఉచితం కానీ.. ఆ ఉచితం మాటున పెద్ద ఎత్తున ఇసుకను తరలించి వందల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. మట్టి మాఫియా చెలరేగిపోతోంది. అయితే ఇది గ్రామాలకు కూడా విస్తరిస్తోంది. చెరువులతో పాటు కాలువల అభివృద్ధి పేరిట మట్టిని తోడేస్తున్నారు. తోడేళ్లుగా మారుతున్నారు. అయితే నాడు జగన్మోహన్ రెడ్డి అయినా.. నేడు చంద్రబాబు అయినా వీటిని ప్రోత్సహించడం అనేది నేరమే అవుతుంది. అయితే ఏపీలో ఈ వ్యవస్థీకృత దోపిడీ ఎవరు అధికారంలో ఉన్న.. అనధికారికంగా జరుపుతూనే ఉన్నారు.

# ట్రెండింగ్ లో అన్నా, చంద్రన్నా పాట

తిరుపతి, జూలై 9,

సాహిత్యంతో పనిలేదు. రాగంతో అవసరం లేదు. పల్లవి ప్రస్తావన వద్దు. పదాలు సరదాగా ఉంటే చాలు. రాగం అదే పుట్టేస్తుంది. సాహిత్యం అదే వచ్చేస్తుంది. దాని తగ్గట్టుగా దరువు తోడైతే చాలు.. ఆ పాటను సోషల్ మీడియాలోకి ఎక్కిస్తే చాలు.. ట్రెండింగ్ లోకి వచ్చేసినట్టే. నేటి కాలంలో అటువంటి పాటలకు ఏ స్థాయిలో డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సరిగా నాలుగు నెలల క్రితం కోయా రే కోయా పాట ఎంతటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చివరికి ఓ హీరో తన సినిమాలో ఈ పాటను పెట్టుకున్నారు. అంతకుముందు ఓ మతాన్ని ఆచరించే మహిళ.. తను ఆరాధించే దేవుడిని స్తుతిస్తూ పాడిన పాట.. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా బోలెడు ఉంటుంది. ఫేమస్ అవ్వడానికే వారంతా ఇది చేస్తుంటారు. ఒకప్పుడు ఇటువంటి పాటలు ఉన్నప్పటికీ అంతగా వెలుగులోకి వచ్చేవి కాదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత.. రకరకాల రూపాలలో అందుబాటులోకి వస్తున్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పాట కూడా ఇలాంటిదే. కొంతమంది మహిళల బృందం "చంద్రన్నా.. మాయన్నా" అనే పేరుతో ఓ పాటను పాడారు. ఆ పాట ఒక పల్లె పదానికి పేరడీ మాదిరిగా ఉంది.. ఒంటిపై ముడతలు పడ్డాయని.. రెండు కాళ్లు పోయి మూడో కాలు వచ్చిందని.. చూపు మందగించిందని.. శరీరం సత్తువ కోల్పోయిందని.. 50 ఏళ్ల వయసు నుంచి 60 ఏళ్ల వయసు వచ్చేసిందని ఆ పాట పాడుతున్న మహిళలు పేర్కొన్నారు.. సహజంగా ఈ పాటలో చంద్రన్న అనే ప్రస్తావన ఉండడంతో కొంతమంది కావాలని ఈ పాటను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు.. ఆ పాటను కావాలని ఓ పార్టీ నాయకులు ఈ స్థాయిలో విమర్శిస్తున్నారని నెటిజన్లు అంటున్నారు.. ఆ మహిళలు చంద్రన్న అనే పేరు ఒక రాజకీయ నాయకుడిని ఉద్దేశించి పాడలేదని.. కేవలం జనాలకు అర్థమవ్వడానికే పేరును ప్రస్తావించారని పేర్కొంటున్నారు. దానివల్ల జనాలకి ఈజీగా కనెక్ట్ అవుతుందని వారు భావించారు. కానీ కొంతమంది మాత్రం ఈ పాటకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. తమ రాజకీయ ప్రాబల్యం కోసం ఈ పాటను వక్ర భాష్యం చెబుతున్నారని నెటిజన్లు అంటున్నారు. ఆ మహిళలు ఓ భజన సంఘంలో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. వారి వ్యవహార శైలి.. ధరించిన దుస్తులు.. పెట్టుకున్న బొట్లు.. భజన సంఘాన్ని ప్రతిబింబిస్తున్నాయి. తమ భజన సంఘం ద్వారా వారు ఈ పాటలు పాడే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. వారు సమాజాన్ని మేల్కొల్పే ఉద్దేశంతో పాటలు పాడితే.. కొంతమంది మాత్రం పనిగట్టుకొని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చకు దారితీస్తోంది. ఇదే సమయంలో వీక్షణలు సొంతం చేసుకుంటున్నది

# దారి తప్పుతున్న బండి

హైదరాబాద్, జూలై 9,

మీడియాకు, రాజకీయ నాయకులకు ఉన్న అవినాభావ సంబంధం ఈనాటిది కాదు.. వెనుకటి కాలంలో నచ్చిన ముఖ్యమంత్రి ఉండడానికి తెలుగు నాట ఓ మీడియా అధినేత ఏకపక్ష రాతలు రాశాడు. మొదట్లో ఆ ముఖ్యమంత్రికి ఆ మీడియా అధినేత కు మధ్య సంబంధం బాగానే ఉండేది. ఆ సంబంధం చెడిపోయిన తర్వాత ఆ మీడియా అధినేత ఆ ముఖ్యమంత్రిపై తీవ్రతి తీవ్రమైన స్థాయిలో వార్తలు రాయించాడు. కార్టూన్లు గీయించాడు. ఈ ఉదంతం తెలుగు రాష్ట్రంలోనే కాదు.. జాతీయస్థాయిలోనూ అప్పట్లో చర్చకు దారితీసిందిఆ తర్వాత ఆ మీడియా అధినేత మరో ముఖ్యమంత్రికి దగ్గర వ్యక్తిగా మారిపోయాడు. తన సంస్థ ప్రయోజనాలకు అనుగుణంగా వార్తలు రాయడం మొదలుపెట్టాడు. నచ్చని వాళ్ళ మీద విష ప్రచారం చేశాడు. అతను మాత్రమే కాదు మీడియాలో ఉండే ఏ వ్యక్తయినా సరే ఇలాంటి విధానాలనే అనుసరిస్తారు. అది కేవలం తెలుగు రాష్ట్రాలే కాదు.. జాతీయస్థాయిలోనూ ఇదే దరిద్రం కొనసాగుతోంది. గత చరిత్ర తీసుకున్నా.. ఇప్పటి వర్తమానాన్ని పరిశీలించినా మీడియా అధినేతలు ఎప్పుడు కూడా వారి ప్రయోజనాలు మాత్రమే చూసుకుంటారు. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే డప్పు కొడతారు. ఇక ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో కూటమి, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. ఈ పార్టీలకు డప్పులు కొట్టే మీడియా సంస్థలు చాలానే ఉన్నాయి. ఒకప్పుడు ప్రతిపక్షానికి అంతగా వాయిస్ ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కూడా ఒకప్పుడు అధికారంలో ఉన్నవే. అందువల్లే భారీగా డబ్బులు వెనకేసుకుని న్యూస్ ఛానల్స్ రన్ చేస్తున్నాయి. సో మీడియా అనేది ఇప్పుడు రూలింగ్, నాన్ రూలింగ్ కేటగిరిగా మారిపోయింది. సహజంగానే ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధికారంలోకి రావాలి అనుకుంటుంది. అందుకోసం ఏవైనా చేస్తుంది. ఇక రూలింగ్ లో ఉన్న పార్టీ వచ్చే సారి కూడా అధికారాన్ని దక్కించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. అంటే నిత్యం అటు రూలింగ్.. ఇటు నాన్ రూలింగ్ పార్టీల మీడియా సంస్థలకు చేతినిండా పని ఉంటుంది. ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకోవడం.. ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం ఇదే పని. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మీద పనికిమాలిన తంబ్ నైల్స్ పెట్టింది. అవి కాస్త సంచలనంగా మారాయి. దీంతో భారత రాష్ట్ర సమితి నాయకులు స్పందించారు. ఆ న్యూస్ ఛానల్ కార్యాలయం మీద దాడి చేశారు. ఆ దాడి అనంతరం భారత రాష్ట్ర సమితి నాయకులు రెచ్చిపోయి.. మీడియాకు ప్రాంతీయ భేదాన్ని ఆపాదించారు. సీమాంధ్ర మీడియా అంటూ విమర్శించారు. ఎప్పుడైతే సీమాంధ్ర మీడియా అంటూ గులాబీ నాయకులు వ్యాఖ్యలు చేశారో.. ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ స్పందించారు. ఆయన ఒక అడుగు ముందుకేసి తెలంగాణ కెసిఆర్ జాగీర్ కాదు అంటూ మండిపడ్డారు. తన సంపాదకీయంలో చాలా ఘాటు పదాలు వాడారు. దీంతో వివాదం మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థల కార్యాలయాల ఎదుట ప్రభుత్వం పోలీసులతో భద్రత కల్పించింది. ఆ దృశ్యాలను ఉదయం నుంచి గులాబీ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తెగ తిప్పుతున్నారు. దెబ్బకు పోలీసుల పహారాతో కార్యాలయాలు నిర్వహిస్తున్నారని ఎగతాళి చేశారు. ఇక ఇదే క్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు స్పందించారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై గులాబీ పార్టీ కార్యకర్తలు దాడులు చేస్తే తాము టీ న్యూస్ పై దాడులకు దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు. రామచంద్రరావు మాటలను ఉటంకిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా తీవ్రంగా స్పందించారు. ఒకవేళ ఆర్కే నిర్వహిస్తున్న మీడియా సంస్థల మీద దాడులు చేస్తే.. కచ్చితంగా తెలంగాణ భవన్ మీద తాము దాడులు చేస్తామని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల గులాబీ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. ఆ ఛానల్, పేపర్ ను నెత్తిన పెట్టుకొని తిరుగు బండన్నా.. నువ్వు కేంద్ర మంత్రివా? ఆ సంస్థలో ఉద్యోగివా? లేక రాధాకృష్ణకు దగ్గరి బంధువువా? అంటూ విమర్శిస్తున్నారు.

# 8దుకాణాల్లో పోలీసుల తనిఖీలు.. పెనాల్టీలు విధింపు

ముమ్మిడివరం

డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి. బి. కృష్ణారావు ఆదేశాలు మేరకు విద్యాసంస్థలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి మత్తునిచ్చే పదార్థాలు, సిగరెట్,గుట్కా యువతకు దూరంగా ఉంచడానికి పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాకె.

ముమ్మిడివరం సి. ఐ మోహనకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఐ.జ్వాలా సాగర్ సిబ్బంది తో బడ్డిషాపులు, టి. పాయింట్ ల్లో తనిఖీలు జరిపారు. పలు షాపుల యజమాను లకు పెనాల్టీలు విధించారు.

# వేడెక్కుతున్న రాజకీయాలు

హైదరాబాద్, జూలై 9, (

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రారమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్మూంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నివక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్మూంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళ్లు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

# కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి.

:దేవనకొండ జూలై 09

కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర లు డిమాండ్ చేశారు. బుధవారం వామపక్ష కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా దేవనకొండ లో అంగన్వాడి, ఆశ, హమాలి, ఆటో,రైతు, వ్యవసాయ కూలీలతో కలిసి హార్తల్ కార్యక్రమాన్ని × ఏఐటియుసి, సిఐటియు జిల్లా నాయకులు ఎం. నరసరావు,ఎం.అశోక్ అధ్యక్షతన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు దాదాపు గంటసేపు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం× జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ..... కేంద్రంలో 11 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళల చట్టాలను కాలరాస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి,వాటి స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను, కార్మికులను,వ్యవసాయ కూలీల నడ్డి విరిచేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను అప్పనంగా అప్పజెప్తున్నారని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి,చాప కంద నీరులా నీరుగారిస్తూ, కుట్రలు చేసి ఎత్తివేసే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలని వారు పిలుపునిచ్చారు. రైతులకు ఉరితాళ్ళలా తయారైన మూడు నల్ల చట్టాలు మరియు కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలని, డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఆహార భద్రత కల్పించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి 10 కేజీలకు పెంచాలని, అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కమలంపై సంఘ్ ప్రభావం

హైదరాబాద్, జూలై 9, (

భారతీయ జనతా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక మైన నిర్ణయాలను తీసుకుంటుంది. బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది. దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి. అయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో ప్రస్తుతానికి ఏమీ మాట్లాడేందుకు బయటకు రాకపోయినా వారు మాత్రం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో కేంద్ర మంత్రి పదవులు రెండు ఇచ్చారు. అందులో ఒకటి కిషన్ రెడ్డి కాగా, మరొకరు బండి సంజయ్. ఇద్దరూ పార్టీలో సీనియర్ నేతలు. పార్టీతో దశాబ్దకాలం అనుబంధం ఉన్న వారు. ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. రాజ్యసభ స్థానాన్ని కూడా పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న కె. లక్ష్మణ్ కు కేటాయించారు. అంతే తప్ప మరొకరికి ఈ అవకాశం ఇవ్వలేదు. ఇక తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరి ఆశలను తలకిందులు చేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటున్న కె.రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడిగా నియమించారు. ఆంధ్రప్రదేశ్ లోనూ అంతే జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తమకు మంత్రి పదవి ఖాయమని చాలా మంది అంచనాలు వేసుకున్నారు. కానీ వారిందరినీ పక్కన పెట్టి సత్యకుమార్ యాదవ్ ను మంత్రి పదవికి ఎంపిక చేశారు. ఇక కేంద్ర మంత్రివర్గంలో పురంద్రీశ్వరి లాంటి వాళ్లను పక్కనపెట్టి శ్రీనివాసవర్మ లాంటి పార్టీకి నిబద్ధత కలిగిన నేతను ఎంపికచేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇక రాజ్యసభ సభ్యుడిగా పాకా వెంకట సత్యనారాయణ ఎంపిక కూడా అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. ఇక తాజాగా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మాధవ్ ను ఎంపిక చేయడంతోనే ఇక ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఉండబోవన్న సంకేతాలు ఇచ్చినట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.భవిష్యత్ లోనూ ఎంపికలు ఇలాగే ఉంటాయని చెబుతుండటంతో పార్టీ మారి వచ్చిన నేతలు కొంత పునరాలోచనలో పడినట్లు తెలిసింది.

## సమ్మెతో సింగరేణి 76 కోట్ల నష్టం

కరీంనగర్, జూలై 9,

కరీంనగర్ లో సింగరేణి కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఒకరోజు టోకెన్ సమ్మె చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడనుంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువ చేసే బొగ్గు ఉత్పత్తికి నష్టం కలగనుంది.కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఒక్కరోజు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సింగరేణిలోనూ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇప్పటికే కార్మిక సంఘాలన్నీ సింగరేణిలో సమావేశం నిర్వహించారు. ఒక్కరోజు సమ్మె విజయవంతం కోసం కార్మిక సంఘాలన్నీ గేట్ మీటింగ్ నిర్వహించాయి. విస్తృతంగా ప్రచారం చేశాయిమార్చి 20న సమ్మె చేయాలని అనుకున్నా.. యుద్ధం కారణంగా ఈ సమ్మె వాయిదా పడింది. గేట్ మీటింగ్ ల ద్వారా కార్మిక సంఘాలన్నీ విస్తృతంగా ప్రచారం చేశాయి. ఒక్కరోజు సమ్మెతో సింగరేణిపై పెనుభారం పడనుంది. దీంతో సమ్మెకు వెళ్లొద్దని సింగరేణి యాజమాన్యం కోరుతోంది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు ంఎిజఅ, ఎఅఎిజఅ, అఎిజఅ, ఊఓూ.. సమ్మెకు మద్దతు తెలిపాయి. బీజేపీ అనుబంధ సంఘం ఃఓూ మాత్రం సమ్మెకు దూరంగా ఉంది. బీఆర్ఎస్ కు అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కూడా సమ్మెకు మద్దతు తెలిపింది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కార్మికుల హక్కులు రక్షించుకోవాలంటే సమ్మెలో కచ్చితంగా పాల్గొనాలని కార్మిక సంఘాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. రేపటి సమ్మెను విజయవంతం చేసే దిశగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా, ముమ్మరంగా ప్రచారం చేశాయి.సమ్మె చేస్తే సింగరేణిపై పెను భారం పడే అవకాశం ఉంది. ఒక్కరోజు సమ్మెతో దాదాపు 76 కోట్ల రూపాయల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టం జరుగుతోంది. సమ్మెలో పాల్గొనే కార్మికవర్గానికి కూడా వేతన రూపంలో కొంత నష్టం జరుగుతుంది. దాదాపు 13 కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. ఒక్కరోజు సమ్మెతో 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది. ఈ రకంగా సింగరేణిపై పెను భారం పడుతుంది కాబట్టి.. ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనకుండా యాజమాన్యానికి సహకరించాలని, ఉత్పత్తిపై ఫోకస్ చేయాలని సింగరేణి యాజమాన్యం చెబుతున్నా.. కార్మిక సంఘాలు మాత్రం ససేమిరా అంటున్నాయి.

## సాగు చేసిన పంటలకి పంటల బీమా నమోదు చేసుకోండి

పత్తికొండ జులై 9పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా నలకదొడ్డి మరియు చిన్నహుల్తి గ్రామాలలో రైతులతో గ్రామసభ నిర్వహించడం జరిగినది 2025 ఖరీఫ్ కాలానికి పంటల బీమా నమోదు చేసుకొనుటకు జూలై 31 వ తారీకు ఆఖరి తేదీన కావున నమోదు చేసుకోగలరని రైతులకు తెలియజేయడం జరిగినది దీనిలో భాగంగా ఖరీఫ్ పంట కాలంలో సాగుచేసిన పంట ప్రకారంగా పంట బీమా హెక్టారుకు రైతు వాటాను బీమా ప్రీమియంను తెలియజేయడం జరిగినది కర్నూలు జిల్లా లో నీ అన్ని మండలాలలో సాగు చేసే పంటలపై రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు బీమా ప్రీమియం ని నమోదు చేసుకోవడం జరిగింది.

# ప్రమాదాలకు నిలయంగా గుడిహత్నూర్ జాతీయ రహదారి

అదిలాబాద్, జూలై 9,

ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. అతివేగం.. నిబంధనలు పాటించకపోవడం.. తదితర కారణలేమైనా తరచూ గుడిహత్నూర్ వద్ద జాతీయ రహదారి 44తో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో రహదారులు నెత్తురోడుతుండగా, విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాధిత కుటుంబాల్లో విషాదం నింపుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే పోలీసు, రవాణా శాఖాధికారులు హడావుడి చేసి మళ్లీ మరిచిపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారి కొన్ని ప్రాంతాల్లో ఏటవాలుగా ఉండటం, లారీలు అతివేగంగా రావడం, న్యూట్రల్ చేయడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే లారీలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుండడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించినప్పటికీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలోని భోరజ్ చెక్ పోస్టు, గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి, సీతాగోంది, డోంగర్ గావ్, నేరడిగొండ, తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా గుడిహత్నూర్ మండలకేంద్రంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయంలో జాతీయ రహదారి గుండా ఉండే ప్రాంతాలు కుప్టి, బోథ్ ఎక్స్ రోడ్, ఉట్నూర్ ఎక్స్ రోడ్ ప్రాంతాలు సైతం ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్నాయి.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయం తమ పరిధిలోకి రాదని చెబుతుండటం, ఆర్.అండ్.బి. శాఖ వారే పర్యవేక్షిస్తున్నారని పేర్కొనడం.. ఆర్.అండ్.బీ శాఖ అధికారులు రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. అయితే జిల్లాలోని జాతీయ రహదారి 44 నేరడిగొండ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఫోర్ లేన్ హైవేపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో మితిమీరిన వేగంతో నడపడంతో చిన్న వాహనాలను ఢీకొడుతున్నాయి. ఎన్.హేచ్.ఎ.ఐ అధికారులు బ్లాక్ స్పాట్లు గుర్తించినా సరిచేయడం లేదు. సర్వీసు రోడ్లు, అక్కడక్కడా అండర్ పాస్ లు వంటివి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. లారీ, ఐచర్, తదితర భారీ వాహనాల డ్రైవర్లు గుడిహత్నూర్ ధాబా నుండి సీతాగొంది వరకు న్యూట్రల్ చేసి తీసుకెళ్లడంతో స్పీడ్ అదుపు చేయలేక ఇటీవలే ఎన్నో వాహనాలు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరిగాయి.అసలు చాలామంది వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలు పాటించడం లేదు. దీంతోనే తరచూ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుడిహత్నూర్ బస్టాండు సమీపంలో రోడ్డుపైనే వాహనాలు నిలపడడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్లో వాహనాలను తీసుకెళ్లడం, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోలు, జీపులు, కార్లలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, తదితర కారణాలతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు భద్రత చర్యలు చేపట్టకపోవడంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రవాణా శాఖాధికారులు తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వాహనదారులు నిబంధనలను పాటించడం లేదనే ప్రచారం కొనసాగుతోంది. దీంతోనే అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడ్డారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. గత 2022లో 234 ప్రమాదాలు జరగగా 137 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 లో 286 ప్రమాదాలు జరగగా 126 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024లో 349 ప్రమాదాలు జరగగా 136 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 2025 లో గత జూన్ నెల వరకు 137 ప్రమాదాలు జరగగా 51 మంది మరణించారు. 137 మంది క్షతగాత్రులయ్యారు. దీనిపై పోలీసులు జిల్లాలో 20 బ్లాక్ స్పాట్ లను గుర్తించారు.నేరడిగొండ మండలంలోని దూద్ గండి నుంచి బంధం ఎక్స్ రోడ్ వరకు, లఖంపూర్, రోల్ మామడ, నేరడిగొండ, ఇచ్చోడ మండలంలో రన్ని జిన్నింగ్ మిల్లు ప్రాంతంలో, ఆదిలాబాద్ వైపు వెళ్లే బైపాస్ వద్ద, గుడిహత్నూర్ మండలంలో మన్నూర్, మేకలగండి, ఈద్గా వద్ద, వాగాపూర్ ఎక్స్ రోడ్, సీతాగోంది, మావల మండలంలో దేవాపూర్ చెక్ పోస్టు, మావల బైపాస్, జైనథ్ మండలంలోని పూసాయి వద్ద జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఇంద్రవెల్లిలోని ధనోర(బి), సమ్మక్క ఎక్స్ రోడ్, ఏమైకుంట, ఉట్నూర్ లోని పులిమడుగు, పెర్కగూడ, శ్యాంపూర్ లను గుర్తించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో జిల్లా పోలీసులు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. గుడిహత్నూర్ జాతీయ రహదారి విషయంలో ప్రయాణికులు మాత్రం డోంగర్గావ్ సమీపంలోని సర్వీస్ రోడ్డుపనులు త్వరగా పూర్తి చేయాలని రోడ్డుపై ఉన్న బారీ కేడ్ల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, జాతీయ రహదారి సంబంధిత శాఖ అధికారులు త్వరగా సర్వీసు రోడ్డు పూర్తి చేయాలని కోరుతున్నారు. గుడిహత్నూర్ లో సర్వీసు రోడ్డు నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.24 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టిన గుత్తేదారు ఏళ్లుగా పూర్తి చేయకపోవడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారిందిగుడిహత్నూర్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు దాదాపుగా 500 మీటర్ల జాతీయ రహదారి మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి రెండు వైపులా ఒకే వరుసలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహనాలతో పాటు చిన్నపాటి వాహనాల దారులు భయాందోళనకు గురవుతున్నారు. గుడిహత్నూర్ మండలం పరిధిలో 15 కిలో మీటర్ల మేర తరచూ ప్రమాదాలు జరుగుతాయి. ఆరు నెలల్లో 12 పమాదాలు జరగ్గా నలుగురు మృతి చెందారు.

# ఆ రోడ్డుకు విముక్తి కలిపించిన హైడ్రా

హైదరాబాద్, జూలై 9,

దారికి అడ్డుగా ఉన్న ఓ పెద్ద గోడ వేలాది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఆ గోడ వల్ల వేల మంది ప్రజలు నిత్యం 5 కిలోమీటర్లు ఎక్కువ ప్రయాణించిన పరిస్థితి నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్ రోడ్డు మీదుగా ప్రగతినగర్ కు చేరుకునేందుకు ప్రజలు నానా తంటాలు పడేవారు. మరి కొంత మంది తమది గేటెడ్ కమ్యూనిటీ తమ కాలనీలో నుంచి రాకపోకలు బంద్ అని అడ్డుగోడలు కట్టేవారు ఉన్నారు. ఇదంతా మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట, బాచుపల్లి గ్రామాల మధ్య నెలకొన్న వివాదం. దాదాపు 25,000 మంది ప్రజల రాకపోకలకు అడ్డంకిగా ఉన్న గోడను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇటీవల కూల్చివేసింది. ఈ సంఘటన మల్లంపేట్ నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ ద్వారా ప్రగతి నగర్‌కు వెళ్ళే మార్గంలో జరిగింది. ఈ మార్గం సాధారణంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ప్రణీత్ ఏపీఆర్ ప్రణవ్ అంటిలియా' అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మించిన గోడ కారణంగా ఈ దూరం 8 కిలోమీటర్లకు పెరిగింది. ఈ గోడ వల్ల చాలా రోజుల నుంచి పది కాలనీల నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్లంపేట్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసి, ఈ గోడను తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడల్పు గల రహదారి మళ్లీ ఉపయోగంలోకి వస్తుందని విన్నవించారు. హైడ్రా అధికారులు ఈ ఫిర్యాదును పరిశీలించి, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌యూడీఏ) ఆమోదించిన లేఅవుట్ ప్రకారం ఈ ప్రాంతం గేటెడ్ కమ్యూనిటీ కాదని గుర్తించారు. హెచ్ఎండీఏ నిబంధన 7 ప్రకారం, రహదారులను అడ్డుకునేలా గోడలు నిర్మించకూడదని స్పష్టంగా ఉంది. దీంతో హైడ్రా ఈ గోడను కూల్చివేసి, రహదారిని పునరుద్ధరించింది. ఈ మూడు రోజులు జాగ్రత్త. దీని ఫలితంగా, బాచుపల్లి-మల్లంపేట్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఇటీవల తెరిచిన ఎగ్జిట్ వద్ద హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ చర్యను పర్యవేక్షించారు. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని హెచ్చరించారు. ఈ గోడను కూల్చివేయడం వల్ల దాదాపు 25,000 మందికి పైగా ప్రయోజనం చేకూర్చింది బుద్ధ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాకు రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 49 ఫిర్యాదులు అందాయి. గాజులరామారం, చెంగిచెర్ల, కొత్తగూడ వంటి ప్రాంతాల నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రాకు ఈ ఫిర్యాదులను పరిశీలించి, చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కాక, పటిష్టమైన పట్టణాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి

ట్రెండింగ్ లో బతుకమ్మ చెరువు...

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తేడా స్పష్టంగా కనపడుతోందని అంటున్నారు నెటిజన్లు. దీనికి తాజా ఉదాహరణగా బతుకమ్మ కుంటను చూపిస్తున్నారు. ఇది కళ్లముందు కనపడుతున్న మార్పు అని అంటున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ప్రాంతంలో ఉన్న బతుకమ్మ కుంటను ఆక్రమణల చెరనుంచి కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్(హైడ్రా) సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. బతుకమ్మ కుంటను కబ్జా కోరల్లోనుంచి రక్షించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హైడ్రాకు సంబంధిత పత్రాలు అందజేయడంతో తొలి అడుగు పడింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ఈ కుంటను పరిశీలించి పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది ఈ కుంట స్థలం తమది అంటూ హైకోర్టుని ఆశ్రయించినా తుది తీర్పు హైడ్రాకు అనుకూలంగా వచ్చింది. దీంతో నేడు ఇది కొత్తరూపు సంతరించుకుంది. కబ్జా కోరల్లో ఎలా ఉండేది. హైడ్రాకు ముందు బతుకమ్మ కుంట చెరువు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టింది. మొదటి రెండు ఫోటోలు హైడ్రా సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టడానికి ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో తీసిన బతుకమ్మ కుంట చిత్రాలు అప్పుడు 20 ఎకరాలు.. దాదాపు 20 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో బతుకమ్మ కుంటగా ఉండేది. క్రమంగా కబ్జాల బారిన పడి అసలు కుంటే కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఇందులో కేవలం 6 ఎకరాలు మాత్రమే మిగిలుంది. దాన్ని కూడా కబ్జా చేయాలని చూశారు కొంతమంది. హైడ్రా చొరవతో దానికి బ్రేక్ పడింది. చెరువుని పునరుద్ధరించి అక్కడ పరిసరాల్ని పరిశుభ్రం చేశారు. దీంతో ఇప్పుడు బతుకమ్మ కుంట అందర్నీ ఆకట్టుకుంటోంది. గతంలో బతుకమ్మ కుంట ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది.. అని పోలుస్తూ ఫొటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నారు. బతుకమ్మ కుంటను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోయి ఉంటే, ఈపాటికే అది పూర్తిగా కనుమరుగై పోయి ఉండేదని అంటున్నారు. అసలు బతుకమ్మ కుంట అనే జలవనరు కాలగర్భంలో కలసిపోయేదని, అది ఒక ప్రాంతం పేరుగా మాత్రమే మిగిలిపోయేదని చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించిన హైడ్రా మరియు రేవంత్ రెడ్డి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు! మీ కృషితో మా సంప్రదాయ సంబరం మళ్లీ జీవం పోసుకుంది.

## సిగాచి పరిశ్రమ మరిన్ని కష్టాలు

హైదరాబాద్, జూలై 9, స్)

పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. నిన్న నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా పరిశీలించి ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేసింది. ఎన్ఎండీఏ బృందం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమను పరిశీలించిన అనంతరం ప్రమాదం జరిగిన స్థలంతో పాటు ఇంత మంది మరణానికి గల కారణాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేసింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మొత్తం 44 మంది మరణించారు. ఇంత పెద్ద దుర్ఘటన ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే లేకపోవడంతో షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా రంగంలోకి దిగింది. రసాయన పరిశ్రమలను ఎలా నిర్వహణ చేస్తున్నారో అక్కడ పనిచేసిన అధికారులను అడిగి తెలుసుకుంది. వారిని ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇప్పటికే మరణించిన కార్మికుల కుటుంబాలు పాత కాలం మిషనరీని వాడుతున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆ దిశగా కూడా విచారణ చేపట్టింది. రసాయన పరిశ్రమల్లో ఎప్పటి కప్పుడు యంత్ర సామగ్రిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ప్రమాదానికి కారణమయిందని ప్రాథమికంగా అభిప్రాయపడినట్లు తెలిసింది. ప్రమాదానికి రియాక్టర్ పేలడమే కారణమని తొలుత భావించినా మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో కూడా షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం దర్యాప్తు చేసింది. అధికారులను విచారించిన మీదట సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు నిర్ధారించినట్లు .అధికారులు కూడా సక్రమంగా సమాధానాలు ఇవ్వకపోవడంతో వారికి ఉన్న అవగాహనపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన నివేదికను షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనుంది. ఇప్పటికే పరిశ్రమను మూడు నెలల పాటు మూసివేయడంతో మళ్లీ ప్రారంభిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది కూడా సూచించే అవకాశాలున్నాయి. ఇక సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో ఏడుగురు జాడ ఇంత వరకూ తెలియలేదు. శిధిలాల్లో లభ్యమైన మానవ శరీర భాగాలతో కుటుంబ సభ్యుల రక్తనమూనాలతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించినప్పటికీ సరిపోలక పోవడంతో ఆ ఏడుగురు జాడ కోసం మాత్రం ఇంకా అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

## డ్రగ్స్ రహిత క్యాంపస్ లే లక్ష్యం

జగ్గయ్యపేట,

: విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్ర మంలో భాగంగా వివిధ దేవాలయాలు, విద్యాలయాలు కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల పరిధిలోని వందకు పైగా బడ్డీ కొట్లను, పాన్ షాపు లను జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 బృందాలు జగ్గయ్యపేట సర్కిల్ ఎస్సైలు పర్యవేక్షణలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దేవాలయాలు, ప్రార్థనాలయాలు విద్యాలయాలు, విద్యార్థుల సామూహికంగా ఉండే ప్రాంతాలలో టొబాకో ఉత్పత్తులను విక్రయించ కూడదని, నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమ పానం మద్యపానం చేయకూడదని తెలిపారు నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్ప త్తులను విక్రయిస్తున్న 18 మందిపై కేసు నమోదు చేసి జరిమానాలు విధించారు. నిషేధిత మత్తు పదార్థాలను కలిగి ఉన్న అమ్మిన రవాణా చేసిన నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బహిరంగ ధూమ పానం, మద్యపానం చట్ట రీత్యా నేరమని సిఐ హెచ్చరించారు. సీఐ వెంట జగ్గయ్యపేట ఎస్సై రాజు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ , చిల్లకల్లు ఎస్ఐ సాయి శ్రీనివాస్, వత్సవాయి ఎస్సై ఉమా మహేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ లు పాల్గొన్నారు.

## సమాజ ప్రగతిలో యువత ముందుండాలి

### డా అడ్డాల

కాకినాడ

యువత తమ ప్రతిభకు పదును పెట్టి సమాజం దృష్టిలో ఆలోచిస్తూ నైతిక విలువలతో క్రియాశీలక పాత్ర పోషించాలని కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు మరియు కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్లబ్బులు, పబ్బులు, సినిమాలు, షికార్లు, సెల్ ఫోన్, ఇంటర్నెట్ తదితర వాటికి బందీ కాకుండా చక్కగా చదువుకుంటూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని అన్నారు. నిరాశ నిస్పృహలకు లోను కారాదని, కష్టాలకు, వైఫల్యాలకు కృంగిపోరాదని అన్నారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి పైసా పైసా సంపాదించి పిల్లలను చదివిస్తున్నారు కాబట్టి వారికి అపకీర్తి తేరాదని అన్నారు. తాత్కాలిక ఆకర్షణ, ఆనందం కోసం విద్యార్థులు బంగారు జీవితాన్ని పాడు చేసుకోకుండా ముందుకు సాగాలని అన్నారు. అవకాశం ఉన్న మేరకు మంచి పనులు చేయడానికి ప్రయత్నించాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. తొలుతగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న , బుద్ధ రాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

==============================

# నేడు జాతీయ మత్స్య రైతుల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని

)చేపల ప్రోటీన్ కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడంలో, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో , దేశ ఆహార భద్రతకు దోహదం చేయడంలో చేపల రైతులు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి జాతీయ చేపల రైతు దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుంది.సుస్థిరమైన , అభివృద్ధి చెందుతున్న మత్స్య రంగం అభివృద్ధి కోసం చేపల రైతులు, ఆక్వాకల్చర్ పరిశ్రమ నిపుణులు ఇతర భాగస్వాముల అమూల్యమైన కృషిని గుర్తించడానికి , ప్రశంసించడానికి ప్రతి సంవత్సరం జూలై 10 న జాతీయ మత్స్య రైతుల దినోత్సవం నిర్వహిస్తున్నారు.జాతీయ మత్స్య రైతుల దినోత్సవం 2023 చేపల రైతుల అపారమైన కృషిని , సుస్థిర ఆక్వాకల్చర్ పట్ల వారి నిబద్ధతను గుర్తించడానికి యావత్ దేశానికి ఒక అవకాశం. బాధ్యతాయుతమైన పద్ధతులను అవలంబించడం ద్వారా, మత్స్య రంగం సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, మనం సుసంపన్నమైన భవిష్యత్తును నిర్ధారించవచ్చు, ఆహార భద్రతను పెంచవచ్చు. దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడవచ్చు.1957 లో ఇదే రోజున హైపోఫిసేషన్ టెక్నిక్ ద్వారా భారతీయ మేజర్ కార్ప్స్ లో ప్రేరిత సంతానోత్పత్తి , పునరుత్పత్తికి మార్గనిర్దేశం చేసిన భారతీయ మత్స్య రంగ ప్రొఫెసర్ డాక్టర్ హీరాలాల్ చౌదరి , ఆయన సహచరుడు డాక్టర్ కె.హెచ్.అలీకున్హి చేసిన కృషిని గౌరవించడానికి , జ్ఞాపకం చేసుకోవడానికి జాతీయ మత్స్య పరిశ్రమాభివృద్ధి సమాఖ్య(ఎన్ఎఫ్ఎఫ్ డి ) జాతీయ చేపల రైతు దినోత్సవం నిర్వహిస్తోంది. జరుపుకుంటారు, వారి కృషి అంతిమంగా చివరికి ఇన్ లాండ్ ఆక్వాకల్చర్ లో విప్లవానికి దారితీసింది. చేపల పెంపకందారులు, ఆక్వాప్రెన్యూర్లు (ఆక్వా వ్యవసాయ రంగంతో సంబంధం ఉన్న వ్యాపారవేత్తలు) , మత్స్యకారులు దేశ మత్స్య రంగం అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం , మన మత్స్య వనరులను సుస్థిరంగా నిర్వహించే మార్గాలను సమిష్టిగా ఆలోచించడానికి, చర్చించడానికి ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ముఖ్య ఉద్దేశ్యం. చేపల ప్రోటీన్ కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడంలో, ఉపాధి అవకాశాలను సృష్టించడంలో , దేశ ఆహార భద్రతకు దోహదం చేయడంలో చేపల రైతులు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి జాతీయ చేపల రైతు దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుంది. ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులను అవలంబించడంలో, చేపల ఉత్పాదకతను మెరుగుపరచడంలో , జల వనరులను సంరక్షించడంలో వారి అంకితభావం , ఆవిష్కరణను ఇది చాటి చెబుతుంది. కొన్నేళ్లుగా, శాస్త్రీయ పరిశోధన , సాంకేతిక జోక్యాలతో మత్స్య రంగం గణనీయమైన పురోగతిని సాధించింది.ఈ సందర్భంగా, విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి, అనుభవాలను పంచుకోవడానికి , భాగస్వాముల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా సెమినార్లు, వర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్ లు, ఇంటరాక్టివ్ సెషన్ లు వంటి వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తారు. మత్స్య రంగానికి చెందిన నిపుణులు, వృత్తి నిపుణులు ఆక్వాకల్చర్ లో తాజా పరిణామాలు, పరిశోధన ఫలితాలు, నూతన ధోరణులపై అవగాహన కల్పిస్తారు

# సచివాలయంలో జన్మదిన వేడుకలు

పెనుమంట్ర

ప్రజలకు సేవలందించాల్సిన సచివాలయంలో జన్మదిన వేడుకలు జరిపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుమంట్ర మండలం పెనుమంట్ర పరిధిలో బ్రాహ్మణ చెరువులో ఆదివారం రాత్రి ఇది చోటుచేసుకుంది. సాంఘిక సంక్షేమ, వ్యవసాయ శాఖలో వేరువేరు సచివాలయాల్లో పనిచేస్తున్న దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలను తల్లి ఇన్చార్జిగా చేస్తున్న పెనుమంట్ర- 2 సచివాలయం భవనం లో ( పాత వసతి గృహం ) నిర్వహించారు. లోపల వేదిక ఏర్పాటు చేసి, మరో మరోపక్క భోజనాలు పెట్టారు. విద్యుత్ దీపాలంకరణ చేశారు. మండల పరిధిలోని సచివాలయ ఇతర శాఖలు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారుని సమాచారం. వాస్తవానికి ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహించకూడదు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో ఏం చర్యలు తీసుకుంటారో చూడాలి మరీ

# ఆటో బోల్తా? పలువురికి గాయాలు

తిరుపతి గూడూరు రూరల్ పరిధిలో ఆటో బోల్తా పడిన ఘటనలో పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించబోయి పక్కనే ఉన్న కల్వర్టు లోకి అదుపుతప్పి ఆటో బోల్తా పడినట్టు సమాచారం. ఆటో బోల్తా సమయంలో డ్రైవర్ తో పాటు ఇద్దరు ప్రయాణికులు వున్నారు. గూడూరు నుండి విందూరు మార్గం లో రోడ్డు పై అక్కడక్కడా భారీ గుంతలు,తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహన దారులు..రాష్ట్రం లో గుంతలు లేని రోడ్లు అని చెబుతున్న పాలకులు విందూరు రోడ్డు వైపు చూడాలని స్థానికులు కోరుతున్నారు

# ఆర్ అండ్ బీ శాఖపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

సెక్రటేరియట్సెక్రటేరియట్ లో రోడ్లు భవనాలు శాఖ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి 65 రోడ్డు పనుల పురోగతి పై అధికారులను ఆరా తీసారు. మదీనాగూడ నుండి సంగారెడ్డి వరకు 6లేన్ల రహాదారి విస్తరణ పనుల పురోగతి, హ్యామ్ రోడ్ల ప్యాకేజీ ల పై చర్చ జరిగింది. ఈ సమీక్షలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,ఔఊ అధికారులు, ఆర్ అండ్ బి ఈఎన్సి జయ భారతి,సి.ఈ లు, ఎస్.ఈ ధర్మారెడ్డి,పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గోన్నారు.

# నిజామాబాద్ లో ముందుకు సాగని పనులు

నిజామాబాద్, జూలై 9 (

నిజామాబాద్ నగరం నుండి 44వ జాతీయ రహదారి కి అప్రో రోడ్ గా ఉన్న నిజామాబాద్ హైదరాబాద్ ప్రధాన రహదారి మాధవ నగర్ టీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్ఓబి పనులు నిర్మాణం గడువు ముగిసినప్పటికీ ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయాయి. గత మే 31 తో నిర్మాణ గడువు ముగిసినప్పటికీ జూన్ మాసం గడిచి జూలై ప్రారంభించి వారం రోజులు కావస్తున్నప్పటికిని.బుజ్జి మధ్యలో బెడ్ అప్రో పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. హైదరాబాద్ వెళ్లే మార్గంలో కేవలం కుడివైపున మాత్రమే పనులు జరుగుతున్నాయి. ఎడమవైపు మొండి పిల్లర్లు దర్శనమిస్తున్నాయి. దాదాపుగా ఇంకా ఈ సంవత్సరం పూర్తి వరకు పనులు కొనసాగుతాయన్న సందేహాలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు తమ వంతు పూర్తి సహకారం కేంద్రం పూర్తి బడ్జెట్ కేటాయించినప్పటికిని రాష్ట్ర ప్రభుత్వం నుండి సరైన నిధులు అందడం లేదని ఇటీవల ఎంపీ అరవింద్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ గవర్నమెంట్ కాంగ్రెస్ గవర్నమెంట్ సహకరించ డం లేదని బహిరంగంగా ఆరోపించారు.ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గానీ ఇన్చార్జి మంత్రులు గాని పత్రికలలో అరవిందు ఆరోపణలు వెలువడినప్పటికిని ఉలుకు పలుకు లేకుండా ఉండడంతో కాలంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతాయో లేదో అని సందేహాలు ప్రజల నుండి తలెత్తుతున్నాయి. 93. 31 రూపాయల తో చేపట్టిన ఈ ఆర్ఓబి బ్రిడ్జి పనుల గడువు దగ్గర పడింది. 20 25 మే 31 నాటికి ఈ పనులు పూర్తి కావాల్సి ఉంది.అని ఇప్పటివరకు పూర్తికాలేదు ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాలే కారణం అని బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. త్వరితగతిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని పది రైల్వే ఓవర్ బ్రిడ్జిల్లా పనులు లక్ష్యంగా పెట్టుకున్నామని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ప్రకటించినప్పటికిని మాధవ నగర్ ఆర్ఓబి పనులు ఇంకా పూర్తి కాలేదు. మే 31 నాటికి గడువు పూర్తయి. 40 రోజులు వస్తున్నప్పటికిని పనులలో ఎలాంటి పురోగతి లేదు..గడువులోగా పూర్తవుతుందనుకున్నా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిర్దిష్ట లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం గానీ స్థానిక ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో నిధులలేమితో. ఆర్ఓబి పనులు చెతకిలాబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో జాప్యం జరిగిన కారణంగా నిర్మాణ పనులలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ అరవింద్ తెలిపారు.ఈ రైలు మార్గం మీదుగా భారీ హెగ్యాటర్లతో ఫ్లోరింగ్ షీట్స్ వేయాల్సి ఉంది ఈ పని మొత్తం ఒకవైపు నుండి కొనసాగడంతో మరొకవైపు పని మిగిలిపోయి ఉంది. ఒకవైపు ఫ్లోరింగ్ స్లాబ్ పనులు జరుగుతూ ఉండడంతో మరోవైపు పనులకు గడువు దాటి పోయినప్పటికీని బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరగడం లేదు. నిజామాబాద్ నగరం లోకి ప్రధాన ప్రవేశ ద్వారం మాధవ నగర్ రైల్వే మార్గం మీదుగా ఉండడంతో నిత్యం జిల్లాలలోకి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ఈ మార్గం నుంచి 50 కి పైగా ప్రయాణికుల రైలు గూడ్స్ బండ్లు ప్రయాణిస్తుండడంతో తరచూ రైలు మార్గానికి ఇరువైపులా గేట్లు చేయడంతో తరచూ వాహనాలు కిలోమీటర్స్ కు పైగా నిలిచిపోతున్నాయి అత్యవసర సర్వీసులు గల వాహనాలు అంబులెన్స్ కూడా ఈ రైల్వే గేట్ వేయడంతో ట్రాఫిక్ లో చిక్కుకుపోతున్నాయి. ట్రైన్లు వెళ్లిన తదుపరి గేట్లు ఎత్తేయడంతో ఇరువైపుల వాహనాలు దూసుకు రావడంతో కురుక్షేత్ర యుద్ధ దృశ్యాన్ని తలపిస్తోంది. గంటల తరబడి రైళ్లకే ఎదురు చూసి విసిగి గేటు నుండి వాహనాలను తరలించే సమయంలో ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మాధవ్ నగర్ రైల్వే గేటు వద్ద పట్టాలపై నుంచి స్లాబ్ పనులు సాగాల్సి ఉందని అందుకు గాని ఇరువైపులా కొంత మేరకు పనులు నిలిపివేశామని పనులకు ఉపయోగించడానికి భారీ క్రేన్లు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని ఉద్దేశంతో పనులు నిలిచిపోయాయనీ సంబంధిత అధికారులు తెలిపారు.రైల్వే పనుల కారణంగా మిగతా పనులు జరపడంలో జాప్యం జరుగుతోందని రైల్వే అధికారుల అనుమతితో రైల్వే పట్టాల వరకు పనులు పూర్తి చేయనున్నట్టు ఆర్ఓబి పర్యవేక్షకులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతోనే పనులలో తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విరు శాఖల సమన్వయంతోటే పనులు నిర్ణిత సమయానికి పూర్తవుతాయని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ఓబి పనులు 20 22 సెప్టెంబర్ లో ప్రారంభం అయినప్పటికీని ఇప్పటివరకు 75% పూర్తికాగా మరో ముప్పు ఐదు శాతం పనులు పూర్తికావాల్సి ఉంది. నిర్ణీత సమయంలో మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి పూర్తి అవుతే ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రజల కష్టాలు తీరనున్నాయి.

==============================చీచీచీ

# సుపరిపాలన లో తొలిఅడుగు.

## సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం :

తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్

. ఈరోజు ఉయ్యూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథం ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉయ్యూరు లోని 3 వార్డు సాయి మహల్ సెంటర్లో ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గూర్చి వివరించిన రాజేంద్రప్రసాద్ . ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పెన్షన్ 4000 చేశారని, తల్లికి వందనం కింద మీ ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే బిడ్డలు ఉంటే అంతమందికి కూడా ఆ పథకాన్ని తల్లులు ఖాతాల్లో వేశారని, ఏడాదికి మూడు గ్లాస్ సిలిండర్లు పథకాన్ని కూడా అమలు చేశారని, ఇప్పుడు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా కల్పించడం జరుగుతుందని రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యన్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ కుద్దూస్, క్లస్టర్ ఇంచార్జి కూనపరెడ్డి శ్రీనివాసు, కౌన్సిలర్ తెనాలి పద్మావతి, మూడో వార్డు అధ్యక్షులు బొమ్మసాని సురేష్ , సయ్యద్ గఫూర్, రాష్ట్ర సగర సాధికార కన్వీనర్ జంపన శ్రీనివాస్,మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,4 వార్డ్ అధ్యక్షులు సాంబశివరావు,శివాలయం చైర్మన్ కుటుంబరావు,వైద్యశాల చైర్మెన్ మండవ జయదేవ్,పార్టీ నాయకులు వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్,రత్నం బుజ్జి,ఇఫ్త్ర ప్రవీణ్,నజీర్, మురాల వెంకటేశ్వరరావు, పత్తి సాయి, బొమ్మసాని రామకృష్ణ, దేవయ్య, మల్లేశ్వరరావు, వలి, చిట్టి మోతుల సుబ్బారావు, పుట్టి చంటి, గుర్రాల సాయిబాబు, యూనిట్ ఇంచార్జ్ చలపాటి శ్రీను, భాగ్యరాజు,అప్పలనాయుడుఉయ్యూరు గణేష్,పైడియ్య, సాంబశివరావు,నరసింహారావు,సుజిత్ ఇంకా పలువురు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

================లీలీఇఇఇ

# రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి రూ.866 కోట్లు : యార్లగడ్డ

గన్నవరం : గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అధ్వాన్నంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.866 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా గన్నవరం మండలం గోపవరపు గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని, గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరును లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తాము అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రహదారులన్నీ చిద్రమై గుంటలుగా మారడంతో పాటు కొన్నిచోట్ల చేపల చెరువులను తలపించే రీతిలో ఉన్నాయని, ఈ అద్వాన్న రహదారులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు, పూర్తిగా దెబ్బతిన్న వాటిని పునర్నిర్మించేందుకు రూ.866 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ. 20.76 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటికే తల్లులు ఖాతాలో నిధులు జమ అయినట్లు గుర్తు చేశారు. అవినీతి అక్రమాలకు నెలవు గా మారిన రాష్ట్రంలో వాటిని పారదోలి సుపరిపాలన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు కోసం రూ. 641 కోట్లు నిధులు వెచ్చించినట్లు యార్లగడ్డ తెలిపారు. రైతుబిడ్డగా రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు సొంత నిధులతో మోటార్లు కొనుగోలు చేసి ఇచ్చానని గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని గన్నవరాన్ని రాష్ట్రంలోని నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని యార్లగడ్డ కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పల్లగాని రాంబాబు, మాజీ సర్పంచ్ వెంకట రత్నం, వేమూరి రవి, నల్లూరి కోటయ్య, భానుమూరి భాను ప్రకాష్, మేడేపల్లి రమ, గూడవల్లి నరసయ్య, పరుచూరి నరేష్ , తుల్లిమిల్లి ఝాన్సీ జనసేన నాయకులు, చిమట రవి వర్మ, స్వామి , బిజెపి నాయకులు, చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.....

# రౌడీ షీటరు దారుణ హత్య

విశాఖపట్నం

విశాఖ నగరంలో ఒక రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. మాధవధార కుంచమాంబ అమ్మవారి పండగలో మంగళవారం అర్ధరాత్రి ఇద్దరు యువకుల మధ్య వాగ్వాదం జరిగింది. కత్తులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ముందస్తు ప్లాన్ ప్రకారమే దాడికి దిగినట్టు స్థానికులు వెల్లడించారు. మృతుడు మాసపు లోహిత్ (22) నేర చరిత్ర కలిగిన రౌడీ షీటరు గా గుర్తించారు. ఎయిర్ పోర్టు పోలీసులు నలుగురు యువకులను అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

# సింహాచలంలో గిరి ప్రదర్శన ప్రారంభం

విశాఖపట్నం

విశాఖ సింహాచలం కొండ దిగువన తొలిపావంచా వద్ద నుంచి గిరిప్రదక్షి ణం ప్రారంభమైంది. స్వామి వారి నమూనా విగ్రహంతో పుష్పరథం కదిలింది. రథాన్ని ఆలయ అనువంశిక ధర్మ పూసపాటి అశోక్ గజపతి రాజు జెండా ఊపి ప్రారంభించారు. రథం వెంట లక్షలాది మంది భక్త జనం గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు.

గిరి ప్రదక్షిణ చేస్తే భూమి ప్రారక్షణ చేసిన అంత పుణ్యఫలం లభిస్తుం దని పురాణాలు చెబుతున్నాయి. అంతటి మహోన్నతమైన సింహా చలం గిరి ప్రదక్షిణ మహోత్సవానికి సమయం ఆసన్నమైంది. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా చతుర్దశి నాడు లక్షలాది మంది భక్తులు సింహగిరి ప్రదక్షిణ చేయడం ఆనవాయితీ. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసింది అధికార యంత్రంగం. గతంలో అనుభవాల నేపథ్యంలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ప్రత్యేక ఆషాడ పౌర్ణమి సందర్భంగా చతుర్దశి నాడు గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీ. 32 కిలోమీటర్ల దూరం సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకుంటే కలిగే భాగ్యమే వేరని భక్తులు నమ్ముతూ ఉంటారు. సింహాచలేశ్వరుడు కొలువుదిరిన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేస్తే భూమి ప్రదక్షిణ చేసినంత పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం. అందుకే ప్రతీయేటా లక్షలాదిమంది భక్తులు కాలినడకన 32 కిలోమీటర్లు ప్రదక్షిణ చేస్తారు.

# తలసాని యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం అమీర్ పేట లోని మున్సిపల్ గ్రౌండ్ లో తలసాని యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. తలసాని శంకర్ యాదవ్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీల నిర్వహించారు. బుధవారం నుంచి ఈ నెల 12 వరకు క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలి. ప్రతిభను చాటేందుకు క్రీడా పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రసన్న కుమార్ రెడ్డిపై కేసు నమోదు

నెల్లూరు

మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై కోవూరు పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అందిన ఫిర్యాదుతో కేసు నమోదు అయింది. పోలీసులు సెక్షన్ 74, 75, 79, 296 కింద కేసు నమోదు చేసారు. ఈ నేపథ్యంలో ప్రసన్నకు నోటీసు జారీ చేసి విచారించే అవకాశం

# బంగారుపాళ్యంలో హై టెన్షన్

చిత్తూరు

బంగారు పాళ్యంలో బుధవారం హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాన్వాయి దిగేందుకు ప్రయత్నం చేసారు. వైసీపీ కార్యకర్తలను పోలీసులు కొట్టారని కారు దిగి.. గాయపడ్డ కార్యకర్త దగ్గరికి వెళ్లేందుకు జగన్ ప్రయత్నం చేసారు. × జగన్ను కాన్వాయ్ దిగకుండా ఎస్పీ మణికంత చందోలు అడ్డుకున్నారు.

# మండలానికి ఐదు ఎంపీటీసీలు ఉండాల్సిందే.

!హైదరాబాద్

పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ జారీరాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ ఎంపీటీసీ డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్ను జారీ చేసింది.ఈ మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన. కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచనలతో కూడిన సర్క్యులర్ ను? జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాలిటీలో విలీనం కావడం, ఇతర పంచాయతీలలో కలపడంతో ఈ పునర్వ్యవస్థీకరణ అవసరమైంది.తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ, చట్టం ప్రతీ మండల ప్రజా పరిషత్లో కనీసం ఐదు ఎంపీటీసీలు ఉండాలని చెబుతోంది. ఇందులో భాగంగా ప్రభావిత ఎంపీటీసీలను కొత్త ఎంపీటీసీలుగా క్రమబద్ధీకరించడం లేదా సమీపంలోని ఎంపీటీసీలలో విలీనం చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్ముసాయిదా ప్రచురణ: 8.07.2025అభ్యంతరాల స్వీకరణ:8.07.2025 నుంచి 9.07.2025అభ్యంతరాల పరిష్కారం:10.07.2025 నుంచి 11.07.2025తుది ప్రచురణ: 12.07.2025

# శ్రీ ప్రసన్నఆంజనేయ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారం..

## - హాజరైన మధు యాష్కీ గౌడ్, సిరిసిల్ల రాజయ్య.



ఎల్ బి నగర్, భారత శక్తి ప్రతినిధి, జూలై 09:ఎల్బీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యలు హాజరయ్యారు. వారికి ఆలయ చైర్మన్ లక్ష్మణ్, ఈవో ప్రేమ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తలు కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకు నడవాలని ఈ సందర్భంగా మధుయాష్కీ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నివాసయోగ్యమైన ప్రాంతమని, ఇలాంటి ప్రాంతంలో ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, భక్తి కార్యక్రమాల నిర్వహణకు ఆలయాల అభివృద్ధి అవసరమన్నారు.ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ తరపున ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తాను అండగా ఉండి అభివృద్ధికీ కృషి చేస్తానని సూచించారు. సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. అన్ని కులాలు , మతాలు, ప్రాంతాలు, భాషలను.. ప్రజలు పరస్పరం గౌరవించుకొని ముందుకు సాగుతుంటారని, కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించేందుకు దేవాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. త్వరలో బోనాల ఉత్సవాలు నగరంలో ప్రారంభోత్సవం కాబోతున్నాయని, ప్రభుత్వం తరపున ఘనంగా ఉత్సవాల నిర్వహించేందుకు ఆయా దేవాలయ కమిటీలకు త్వరలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14న ఎల్బీనగర్ నియోజకవర్గం లో చెక్కుల పంపిణీ చేపట్టనున్నట్లు వివరించారు. ధర్మకర్తలుగా చెరుకు భవాని శంకర్, సాయి కుమార్, బాలకృష్ణ, పార్వతి, తీగుళ్ల యాదగిరి, భరత్ కుమార్ యాదవ్, జాలె వెంకటరెడ్డి, దేవిక, ఉదయశ్రీ, స్వప్న ప్రమాణ స్వీకారం చేశారు.

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై09:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ హాల్ టౌన్ హాల్ నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం పుట్టి ప్రజల పక్షాన నిలిచి ప్రజలతో కలిసే పయనంలో అశువులు బాసిన అందరిబంధువు దివంగత డా.వై.యస్.

రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.మరణించినా మనలో జీవించి ఉండే వాళ్ళే నిజమైన నాయకులని, యుగాలు గడిచినా వాళ్ళు మన హృదయాలను విడిచిపోరని వారికి మరణం కూడా ఉండదని వాళ్ళు చిరంజీవులు అలాంటి వారే మన రాజన్న కూడా, నిన్ను మరువలేము రాజన్న అని స్మరించుకున్నారు.33 ఏళ్లకే పీసీసీ ప్రెసిడెంట్,6 సార్లు ఎమ్మెల్యే,4 సార్లు ఎంపీ, 3 సార్లు మంత్రి, రెండు సార్లు ముఖ్యమంత్రి ఇలాంటి చరిత్ర ఒక్క వైయస్సార్ కి మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ సైదా, 19 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, డిసిసి మాజీ కార్యదర్శి ఐల వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజాక్ బాబా, ముషం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గురు పూర్ణిమ : వ్యాసుని పూజిస్తే అనుగ్రహిస్తాడు.. ఈ కథే ఉదాహరణ !

## -నేడు గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కథనం

తిరుపతి జిల్లా ప్రతి నిధి, జూలై 09 (భారత శక్తి): సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కింది. పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారు. ఆశ్రమంలోనే ఆయనతోపాటు నివశించేవారు.ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపూర్ణిమ' 'వ్యాసపూర్ణిమ'అని అంటారు. ఈ రోజున గురువులను పూజించి , గౌరవిస్తారు. గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని , వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. లి'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమఃలి గురు పౌర్ణమి చాతుర్మాస దీక్ష ప్రారంభ సమయంలో వస్తుంది. యతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకచోట ఉండి జ్ఞానబోధ చేసే సమయమే ఈ చాతుర్మాసం. ఈ కాలంలోని తొలి పౌర్ణమి గురుపౌర్ణమి. అంటే తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను సమీపించి , పూజించి , జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుంది. గురుపూజ శ్రేష్ఠమైంది. దీని వెనుక ఒక విశిష్టత దాగి ఉంది.

::పురాణాల కథనం ప్రకారం::

పూర్వం వారణాసిలో బీద బ్రాహ్మణ దంపతులు నివాసం ఉండేవారు. ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి. ఆయన సతీమణి పేరు వేదవతి. ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతన , భక్తి జ్ఞానం కలిగి జీవించే ఈ దంపతులకు సంతానం లేదు. ఎన్ని నోములు నోచి , వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో వారణాసిలో ఉండే వ్యాసభగవానుడు రోజూ మధ్యాహ్న సమయంలో రహస్యంగా గంగానదికి స్నానానికి వస్తూ ఉంటారని తెలుసుకున్న వేదనిధి ఎలాగైనా ఆయన దర్శించుకోవాలని భావించాడు. ఆ రోజు నుంచి వ్యాసుడి కోసం వేయికళ్లతో వెతకడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు భిక్షువు రూపంలో చేతిలో దండం , కమండలం ధరించిన వ్యక్తిని చూసిన వేదనిధి వెంటనే అతడి పాదాలపై పడి నమస్కరించాడు. ఆ భిక్షువు మాత్రం కసురుకున్నా సరే పట్టిన పాదాలను మాత్రం విడవకుండా లి'మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాస భగవానులని నేను గ్రహించాను. కాబట్టి మిమ్మల్ని శరణు పొందగోరు చున్నాను'లి అని అంటాడు. ఆ మాటలకు ఖంగుతిన్న ఆ సన్యాసి గంగానది ఒడ్డున నలుదిశలా చూస్తూ , ఎవరైనా తనను చూస్తున్నారేమోనని పరికించాడు. వెంటనే వేదనిధిని ఆప్యాయంగా పైకిలేపి ఏమి కావాలో కోరుకోమంటారు. రేపు నా తండ్రి పితృకార్యం , దానికి తమరు బ్రాహ్మణార్థమై అతిథిగా మా ఇంటికి తప్పక విచ్చేయాలని వేడుకుంటాడు. వేదనిధి ఆహ్వానాన్ని మన్నించి మహర్షి దీనికి అంగీకరిస్తాడు. దీంతో సంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరంలో జరిగిన వృత్తాంతమంతా వివరించాడు. ఇచ్చిన మాట ప్రకారం మర్నాడు ఉదయమే వారి ఇంటికి విచ్చేసిన వ్యాసభగవానుడిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసి పూజించారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు , పువ్వులను సిద్ధం చేసి , శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహించి , అనంతరం వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేశారు. వారి ఆతిథ్యానికి సంతుష్ఠుడైన ఆయన వారికి ఏ వరం కావాలో కోరుకోమన్నారు.స్వామి ఎన్ని నోములు , వ్రతాలు చేసినా సంతానభాగ్యం మాత్రం లేదని , ఆ వరాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. వారు కోరుకున్న వరాన్ని అనుగ్రహించిన మహర్షి త్వరలోనే తేజోవంతులు , ఐశ్వర్యవంతులైన పది మంది పుత్రులు జన్మిస్తారని ఆశీర్వదించాడు. వ్యాసుడి అనుగ్రహంతో వేదనిధి , వేదవతి సంతానయోగం లభించింది. సుఖసంతోషాలతో జీవిత చరమాంకంలో విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగారు. కాబట్టి వ్యాసపూర్ణిమ రోజున మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు వివరిస్తున్నారు.

# సంపదను సృష్టించేవారికే మా మద్దతు

## - నల్ల చట్టాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు

## - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జులై 9: సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మికుల మద్దతు ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. శ్రమతో సృష్టించిన సంపద కేవలం పది మంది చేతిలో బందీ అయిందనీ, ఆ పదిమందికి శ్రమ దోపిడీ చేసేందుకు మరింత ఊతం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తేవాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. జర్నలిస్టులకు కూడా ఈ చట్టాలు ప్రమాదకరమేనన్నారు. సమాజంలో అత్యధిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మోడీ మాత్రం కార్పొరేట్ లో సేవలో తరించడం దేశ భవిష్యత్తుకు, శ్రామికులకు అత్యంత ప్రమాదకరమన్నారు. సంఘీభావం




తెలిపినవారిలో జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, భూక్యా శ్రీనివాస్, కొణతాల నాగేశ్వరరావు, రేగళ్ళ శ్రీనివాస్ లు ఉన్నారు. సార్వత్రిక సమ్మెలో సిపిఎం, సిపిఐ, టీడీపీ, బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భైంసాలో గ్రీవెన్స్ డే %-% ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల.




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 09: నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 17 మంది అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

:కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

::పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష::

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి : సిపిఐఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 09: టి యు సి ఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో






కొత్త బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రమేష్ అధ్యక్షత వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడుతూ,నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక రైతాంగా వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాడుగా తయారవుతున్నటువంటి పరిస్థితి నేడు ఉన్నది. అదేవిధంగా కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న ఈ స్థితిలో నేడు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుంది. ఈ సమ్మెలో అసంఘటిత రంగంలో పని చేస్తే హమాలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపులు ఇవ్వడం జరిగింది.ఇప్పటికీ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదు చికాగో అమరవీరుల రక్తతర్పణ తోని సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 10:00 పని చేయాలని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమైనది, ఇప్పటికైనా కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చినటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. మోడీ విధానాలను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మెలో బుధవారం పాల్గొన్నదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. ప్రకాష్ జిల్లా సహాయ కార్యదర్శి అనిస్, పార్టీ నాయకులు పరమేష్, ఎస్. కిషోర్, బి. కిషోర్ లక్ష్మీనారాయణ లింబాద్రి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, జిల్లా నాయకులు సాయికుమార్, గ్రామపంచాయతీ కార్మికులు, తదితర కార్మిక రంగాల వారు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆధ్వర్యంలో జాతీయ సమ్మె జయప్రదం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 09: తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆధ్వర్యంలో జాతీయ సమ్మె జయప్రదంగా జరిగిందని తెలిపారు. ఒక్కరోజు సమ్మె మూలంగా, తెలంగాణ రాష్ట్రములోని, బీడీ పరిశ్రమ లో 100,కోట్ల బీడీ ఉత్పత్తి నిలిచిందని అన్నారు. బహుజన వామపక్ష కార్మిక సంఘాల జెఎసి,ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమలలో జాతీయ సమ్మె జయప్రదంకై తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, గత నెల రోజుల క్రిందట బీడీ యాజమాన్యం సంఘంకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని, తెలంగాణలో అన్ని జిల్లాల్లోని అన్ని బీడీ సెంటర్లో గ్రూపు మీటింగ్ లు ఏర్పాటు చేసి ప్రచారంలో భాగంగా సెంటర్లలో సమ్మె నోటీసు ఇవ్వడం ద్వారా బుధవారం జాతీయ సమ్మె మూలంగా తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ పూర్తి బంద్ చేసి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీని మూలంగా బీడీ పరిశ్రమలో దాదాపు 100, కోట్ల బీడీ ఉత్పత్తి నిలిచిపోయింది. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం, బీడీ పరిశ్రమపై, జిఎస్ టి,ని రద్దు చేయాలని, కొప్టా చట్టం బీడీ పరిశ్రమపై ఆంక్షలు ఎత్తి వేయాలని, ప్రత్యామ్నాయ ఉపాధి ఇచ్చే వరకు కేంద్ర ప్రభుత్వం 10,000,రాష్ట్ర ప్రభుత్వం 6000 రూ.ల జీవనభృతి బీడీ పరిశ్రమలో పనిచేయు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కోరారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి: టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు.



మంచిర్యాల, జులై 09, ( భారత శక్తి):జర్నలిస్టులు చాలా పేదవారు, ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్ లు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, వైద్యం చాలా పిరమైపోయిందని, ఈ నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో ఉండి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కొందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ( జర్నలిస్టులకు) ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సహకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, జే సతీష్, కోశాధికారి సబ్బని భాస్కర్, జాయింట్ సెక్రెటరీ బి సుమన్, జి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ సురేష్, ఈసీ మెంబర్స్ ఎం వేణుగోపాల్ గౌడ్, ఏ శ్రీనివాస్, వీరస్వామి, యూనియన్ సభ్యులు దేవరపల్లి ప్రభాకర్, మహమ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎల్ పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ తో సభ్యులు గోడం నగేష్ ఆధ్వర్యంలో బీజేపీలో పలువురు చేరిక.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 09: నిర్మల్ జిల్లా మామడ మండలం కోరిటికల్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల సుపరిపాలనకు ఆకర్షితులై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.

ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంజిత్, నాయకులు బాపురెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చిన్నారెడ్డి, రమణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో మండల పార్టీ కమిటీల గురించి చర్చించిన కామారెడ్డి , నిజామాబాద్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 09: గాంధిభవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి అజ్మత్ ఉళ్ళా హుసేన్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, కామారెడ్డి జిల్లా ఇంఛార్జి పిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, పిసిసి ప్రధాకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, అబ్బుర్వర్ వేణుగోపాల్ యాదవ్, యాదయ్య గార్లతో సమావేశమయ్యారు. ఈ ముఖ్య సమావేశంలో కాంగ్రేస్ మండల పార్టీ కమిటీల గురించి చర్చించారు.



# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి - కేసు నమోదు.



మందమర్రి టౌన్, జులై 09, (భారత శక్తి):మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించినట్లు ఎస్సై ఎస్. రాజశేఖర్ తెలిపారు. తాండూర్ మండలం, రేచిని గ్రామానికి చెందిన గోమాస తిరుపతి (29), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్, తన స్నేహితుడైన గువ్వల కిషోర్‌తో కలిసి ప్రయాణికుల కిరాయి నిమిత్తం మంచిర్యాలకు వెళ్లారు. తిరిగి తేది: 08-07-2025 రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తమ ఆటోలో తాండూరుకు వస్తుండగా, మార్గమధ్యలో మందమర్రి మండలం అందుగులపేట శివారులో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే, వెనుక నుండి వేగంగా మరియు అజాగ్రత్తగా వచ్చిన ఒక లారీ వారి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న గోమాస తిరుపతి, గువ్వల కిషోర్‌లకు గాయాలయ్యాయి. తిరుపతికి తీవ్ర గాయాలు కావడంతో, అతడిని వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి కరీంనగర్‌లోని కెల్విన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటనపై మృతుని తమ్ముడైన గోమాస రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్. రాజశేఖర్ తెలిపారు.

# ఆక్రమిత భూముల పై చర్యలు తీసుకోవాలి: సిపిఎం.పోలయ్య.



భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 9: శ్రీ అవధూత కాశి నాయన మండలం లో కార్మిక,కర్షక,కష్ట జీవుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కాశి నాయన మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ రవి శంకర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అక్కింగుండ్ల,సావిశెట్టిపల్లె,ఇటుకుళ్లపాడు రెవెన్యూ గ్రామాలలో అనర్హులు, స్థానికేతరులు, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆయన ఆరోపించారు. ఆక్రమిత భూములను వెంటనే రద్దు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు పంపించాలని వారి డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకం కింద ఏడాదికి 200 రోజులు పది దినాలు,రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రమాద బీమా కింద రూ. 5లక్షలు అందించాలని డిమాండ్ చేస్తున్నాం. క్షేత్ర స్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలని అదేవిధంగా దొంగ మస్టర్లు రద్దు చేయాలి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో వలసలు నివారించడానికి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల పట్ల రెవెన్యూ అధికారులు గతంలో నిర్లక్ష్యం చేసి ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ప్రభుత్వ భూములను అక్రమంగా రికార్డులు ఎక్కించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాశినాయన మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై విచారణ చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఎల్ఐసి ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలి

## -ఎల్ ఐసీ ని కార్పోరేట్ శక్తులకు అప్పగించవద్దు

## -సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం,రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు

## ఎల్ఐసి కార్యాలయం వద్ద ఐ సి వి యు ఆధ్వర్యంలో ధర్నా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 09:భారతీయ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణ యోచనను విరమించుకొని ఎల్ ఐసీ ని కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దారా దత్తంగా అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు,నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసి కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి చేపట్టిన ధర్నాకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ప్రకటించగా సిఐటియు జిల్లా కమిటీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని,1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ఎల్ఐసి పాలసీలపై విధించిన జీస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో క్లెయిమ్ లు చెల్లించకుండా పన్ను ఎగవేత దారులను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని ఆక్షేపించారు. కార్మికుల



హక్కులను కాలరాస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూర్యాపేట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుమోహన్ సింగ్, ప్రభాకర్, కోశాధికారి నరేష్ కుమార్, సహాయ కార్యదర్శి మచ్చ సంజీవయ్య, చాంద్ పాషా, ఎల్లేష్ కుమార్, శంకర్, ఎల్ఐసి ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిల్లంచర్ల కృష్ణయ్య, బోళ్ల వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సారెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పరకాల వెంకటరెడ్డి, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి నీల శ్రీనివాస్, ఐ సి వి యు ఉమెన్ సబ్ కమిటీ సభ్యురాలు సువర్ణ,శివకుమార్, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ అభిలాష్

పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి,జూలై 9: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోరుమామిళ్ల లోని వివేకానంద భవన్ దగ్గర ఏబీవీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పిన 'విద్య జీవితం కోసం జీవితం దేశం కోసం' అనే మాటలే బాటగా చేసుకొని ఏబీవీపీ 77 ఏళ్లుగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఐదు మంది విద్యార్థులతో ప్రారంభించిన ఏబీవీపీ నేడు 70 లక్షలకు పైగా సభ్యత్వం కలిగిన భారతదేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చినా తనదైన శైలిలో ఏబీవీపీ నిర్మాణాత్మక ఉద్యమాలు చేస్తుందన్నారు. ఇటువంటి



ఏబీవీపీ ప్రారంభించబడిన జులై 9 వ తేదీని జాతీయ విద్యార్థి దినోత్సవం గా జరుపుకోవడం నిజంగా పండుగరోజని ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణ,కార్తీక్, హర్ష,మోహన్,ఉష,శైలజ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం ఇచ్చిన ఆర్ఎంపి పిఎంపిలు.

మందమర్రి టౌన్, జులై 09, (భారత శక్తి):అనుభవ వైద్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్ఎంపి పిఎంపీలు బుధవారం రోజున సోమాజిగూడలో కార్మిక , మైనింగ్ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ని కలిసి రాష్ట్రంలో జరుగుతున్న ఆర్ఎంపి



పిఎంపి వైద్యుల మీద జరుగుతున్న దాడులను ఆపాలని అలాగే ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి మాకు సరైన పరిష్కార మార్గం చూపించాలని వినతిపత్రం అందించడం జరిగింది. మందమర్రిలో జరుగుతున్న దాడుల గురించి ఆయనకు వివరించడం జరిగింది. రానున్న రోజుల్లో ఇలాంటి పరిణామాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.చొప్పరి శంకర్ ముదిరాజు, తెలంగాణ రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల అధ్యక్షులు, డా. గాదాసు శంకరయ్య ,రాష్ట్ర కార్యదర్శి, డా.రంగు రవీందర్, సంయుక్త కార్యదర్శి,డా. లెక్కల నగేష్,రాష్ట్ర కోశాధికారి, డా.కట్ల శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు డా.గోనె గోవర్ధన్, గౌరవ అధ్యక్షులు మంద తిరుమల, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. గాజుల శంకర్, ప్రధాన కార్యదర్శి డా.చింతల పోశం, ఉపాధ్యక్షులు డా.అడ్డూరి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 8 వ రోజు రితీష్ కుమార్ ఇంటింటి ప్రచారము

భారత శక్తి ప్రతినిధి, కడప, జూలై 9: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలోని పోరుమామిళ్ల రోడ్డు చాకలి వీధి లో ఇంటింటికి వెళ్లి టిడిపి యువనాయకుడు రితేష్ కుమార్ రెడ్డి వారి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వెంగలిరెడ్డి,టీడీపీ నాయకులు ఆనంద్, షరీఫ్,సింగసాని బుజ్జి, కొట్టాలపల్లి రామకృష్ణ, నాగేంద్ర, అలాంగీర్ బాషా, మారయ్య, భూపాలం రాఘవ,టీడీపీ నాయకులు లకిడి విజయ్ భాస్కర్, శివయ్య స్వామి, లాయర్ ప్రసాద్,టీడీపీ రాష్ట్ర మహిళా ఝాన్సీ ,జహంగీర్ బాషా, బిగ్ బాస్,మస్తాన్ బాబు, బద్వేల్ నీటి సంగం అధ్యక్షులు సురేంద్ర,ఉపాధ్యక్షులు , ,గనుమంతు రాజేష్, సింగసాని రమణయ్య, నాగభూషణం, గంట వెంకటయ్య, టీడీపీ 35 వా వార్డ్ తుడిమేళ్ల సురేష్, ,బలిజ సంగం అధ్యక్షులు సింగం శెట్టి రమణ, ప్రశాంత్, కొంకుల రవి, మంచా పెద్దయ్య పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేయడం తగునా?

## -ఉపాధి మేట్ల సంఘం దివిజన్ అధ్యక్షుడు సగిలి పెద్ద గురయ్య డిమాండ్

పోరుమామిళ్ళ, భారత శక్తి ప్రతినిధి, జులై 9: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉపాధి హామీ కూలీలకు రావాలసిన కూలీ డబ్బులు చెల్లించడంలో ఉపాధి సిబ్బంది.నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని ఉపాధి హామీ పథకం కూలీల హక్కుల పై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధి సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ మేట్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సగిలి పెద్దగురయ్య డిమాండ్ చేశారు.బుధవారం పోరుమామిళ్ళ లో జరిగిన ఉపాధి మేట్ల సంఘం ప్రతినిధులసమావేశం నందు ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ కాశినాయన మండల అధ్యక్షుడు వరికుంట్ల బాల ఓబయ్య, ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి యోహాను, ప్రజా సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు గంగిపోగు శ్రీను, జయన్న తదితరులు మాట్లాడుతూ కూలీల పట్ల నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు



వెంటనే కూలీలకు రావలసిన కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. రత్నాకర్



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూలై 09:విజయవాడలోని పత్రిక సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా శ్రీ పి రత్నాకర్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మరియు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్‌జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.

ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన శ్రీ రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడలోని సిబిసి ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు మరియు వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తన సర్వీసులో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి మరియు కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ అధిపతిగా కూడా పనిచేశారు.

రాష్ట్రంలోని పిఆర్‌జిఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు మరియు ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని శ్రీ రత్నాకర్ తెలియజేశారు .

# నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ వర్క్ షాప్ సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్

## -సదస్సులో బాగంగా గౌ. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్

వైయస్సార్ కడప జిల్లా, జులై 9(భారత శక్తి) : న్యూఢిల్లీలో మంగళవారం ఒక రోజు జరిగిన నేషనల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ వర్క్ షాప్ సదస్సు కు.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌ. కేంద్ర గనులు మరియు పర్యాటక శాఖ మంత్రిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కలిశారు.ఈ నేపథ్యంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ కార్యకలాపాలు, జిల్లాలోని అభివృద్ధి పనులు గురించి ఆయనకు వివరించారు. అలాగే గండికోట ప్రాజెక్టులో జరుగుతున్న పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి మంత్రికి తెలియజేశారు.



# సూర్యాపేట జిల్లా పోలీస్ పని తీరు భేష్..

## సూర్యాపేట పోలీస్ ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నారు.

## పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం మంచి ఆలోచన.

## ఇంచార్జి ఐ జి పి మల్టీ జోన్-2 తఫ్సీర్ ఇక్బాల్.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 09:జిల్లాల సందర్శనలో భాగంగా బుధవారం మల్టీజోన్ 2 ఇన్చార్జి ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు గౌరవ వందనంతో స్వాగతం తెలిపి పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం సమావేశ మందిరం నందు ఎస్పీతో కలిసి సిఐలు డీఎస్పీల తో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రాంతాలు, ప్రముఖ వృత్తులు, జనాభా, రాజకీయ పరిస్థితులు,ఈ సంవత్సరంలో నమోదైన నేరాలు వాటి తీరుతెన్నులు,నేరాల నివారణలో సూర్యాపేట జిల్లా పోలీసు ప్రణాళిక, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపటానికి తీసుకోబోతున్న చర్యలు, పోలీసు ప్రజా భరోసా,ప్రజా అవగాహన చైతన్య కార్యక్రమాలు,కళాబృందం,షీ టీమ్స్,భరోసా టీమ్స్ మొదలగు అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ నరసింహ ఇన్చార్జ్ ఐజిపి కి వివరించడం జరిగినది. కేసుల నమోదు, ఫిర్యాదుల నిర్వహణ, పోలీస్ ప్రజా భరోసా, పబ్లిక్ ఫీడ్ బ్యాక్, కోర్టు మానిటరింగ్, డయల్ 100 స్పందన, ఎన్ఫోర్స్మెంట్, ప్రజా అవగాహన కార్యక్రమాలు, పోలీసు పని తీరు, కేసు దర్యాప్తు, నైపుణ్యాల ను ఇన్చార్జి ఐజిపీ పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ నేరాల నివారణలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని,కేసుల దర్యాప్తులో నైపుణ్యం చూపాలని ఆదేశించారు.నేరాల నివారణకు ముందస్తుగా పని చేయాలని, క్షేత్ర స్థాయిలో సంచారం సేకరించాలి.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతవరణంలోనిర్వహించడానికి సిద్దంగా ఉండాలన్నారు, సమస్యాత్మక విషయాలపై దృష్టి పెట్టాలని గ్రామ పోలీసు అధికారిని యాక్టీవ్ చేసి గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలని చిన్న సమస్యలు కొన్ని సందర్భాల్లో తీవ్ర సమస్యగా మారుతాయి ఇలాంటి వాటిని ఆదిలోనే పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో గతంలో ఎలాంటి సమస్యలు వచ్చాయి అనేది పరిశీలించుకుని పని చేయాలన్నారు. ప్రతి అంశంపై నిశిత పరిశీలన పెట్టాలని ఆదేశించారు.భౌతిక దాడుల జరగకుండా చూడాలని పాత నేరస్తులు సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులు రౌడీలు కేడీలను ముందస్తుగా బైండోవర్ చేయాలని పాత నేరస్తులను, ట్రబుల్ మాంగర్స్ ను హెచ్చరించాలన్నారు. దొంగతనం ద్వారా పోయే డబ్బు కన్న సైబర్ మోసం ద్వారా పోయే డబ్బు ఎక్కువగా ఉంటుంది కొత్త తరహాలో నేరాలు జారుతున్నాయి, పోలీసులు కూడా కొత్త తరహాలో ఆలోచించి నేరాలు జరగకుండా ప్రజలకు విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని ప్రజలతో మర్యాదగా మసులుకోవలన్నారు. సూర్యాపేట చాలా ప్రశాంతత కలిగిన జిల్లా,అక్రమ కార్యకలాపాల పై కటినంగా పని చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ను చైతన్య పరిచి రక్షణ కల్పించాలని,డ్రగ్స్ లాంటి వ్యసనాలకు లోనూ కాకుండా నిఘా ఉంచాలని ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ జరగకుండా విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల అక్రమ రవాణా జరగకుండా చూడాలని బాలకార్మిక వ్యవస్థ ను సమూలంగా నిర్మూలించాలని జిల్లా యంత్రాంగం వారితో సమన్వయంగా పని చేయాలి అని కోరారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆదేశాలను జిల్లాలో అమలు చేస్తామని ప్రోయాక్టివ్ గా పని చేస్తూ నేరాలను నివారించడంలో బాగా కృషి చేస్తామని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పటిష్టంగా పనిచేసే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏ ఆర్ అధనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, ఏ ఓ మంజు భార్గవి,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డిసర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్,వెంకటయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, చరమందరాజు, రామకృష్ణారెడ్డి,రజిత రెడ్డి,ఐటి కోర్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



# యాపిల్ సీవోవోగా భారతీయ మూలాలున్న సబిహ్ ఖాన్.. టిమ్ కుక్ చేతికి డిజైనింగ్ బృందం..

: టెక్ దిగ్గజం యాపిల్ ( నాయకత్వ బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. భారతీయ మూలాలున్న వ్యక్తికి ముఖ్య బాధ్యతలు అప్పగించింది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ విలియమ్స్ కంపెనీని వీడనుండటంతో.. సీఈవో టిమ్ కుక్ అదనపు భారం స్వీకరించనున్నారు. విలియమ్స్ సీవోవో బాధ్యతలను యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సబిహ్ ఖాన్‌కు ఈనెల చివర్లో అప్పగించనున్నారు. ఈ క్రమంలో డిజైనింగ్ టీమ్ బాధ్యతలను నేరుగా టిమ్‌కుక్ స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని టెక్ పత్రిక ది వెర్జ్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఈ బృందం విలియమ్స్‌కు నేరుగా రిపోర్టు చేస్తోంది.

మొరాదాబాద్ నుంచి అమెరికాకు..

ఇక విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరించనున్న సబిహ్ ఖాన్‌కు సంస్థలో 30 ఏళ్ల అనుభవం ఉంది. గత ఆరేళ్లుగా యాపిల్ గ్లోబెల్ సప్లై ఛైన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఉత్పత్తి కార్యకలాపాలనూ పర్యవేక్షిస్తున్నారు. ఖాన్ మూలాలు భారత్‌లో ఉన్నాయి. ఆయన ఉత్తరప్రదేశ్ మొరాదాబాద్ జిల్లాలో 1966వ సంవత్సరంలో జన్మించారు. అక్కడే ఫిఫ్త్ గ్రేడ్ వరకు చదువుకున్నారు. ఆ తర్వాత ఆయన కుటుంబం సింగపూర్‌కు వలస వెళ్లింది. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం ముగించి.. అమెరికాకు వెళ్లారు. ఎకనామిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఇక మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పట్టా అందుకొన్నారు. 1995లో ఆయన యాపిల్ ప్రొక్యూర్‌మెంట్ గ్రూప్‌లో పనిచేశారు. అంతకుముందు జీఈ ప్లాస్టిక్స్‌లో డెవలప్‌మెంట్ ఇంజినీర్, అకౌంట్ టెక్నికల్ లీడర్‌గా విధులు నిర్వహించారు.

ఖాన్‌కు ప్రమోషన్‌పై సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ "యాపిల్ పంపిణీ వ్యవస్థలను పర్యవేక్షిస్తూనే.. అత్యాధునిక ఉత్పాదక విధానాలకు సంబంధించి కీలక టెక్నాలజీల్లో సంస్థకు మార్గదర్శకత్వం చేశారు. అమెరికాలో యాపిల్ కంపెనీ మ్యానిఫ్యాక్చరింగ్ విస్తరణలో ఆయన కృషి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను యాపిల్ చురుగ్గా ఎదుర్కొనేలా సిద్ధం చేశారు" అని పేర్కొన్నారు.

కీలక సమయంలో రంగంలోకి సీఈవో..

ప్రస్తుతం యాపిల్ తన సాఫ్ట్‌వేర్ డిజైన్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు వీలుగా లిక్విడ్ గ్లాస్ డిజైన్‌ను సిద్ధం చేస్తోంది. వీటిని ఐఫోన్, ఐపాడ్, మ్యాక్ సహా ఇతర పరికరాల్లో వాడనుంది. 'లిక్విడ్ గ్లాస్' డిజైన్‌తో ఇంటర్‌ఫేస్‌లో పలు మార్పులు రానున్నాయి. బటన్లు, మెనూ, యాప్ ఐకాన్స్, విడ్జెట్ల మార్పుతో స్క్రీన్‌కు కొత్త లుక్ రానుంది. కంపెనీ చరిత్రలో ఇది విస్తృతమైన డిజైన్ అప్‌డేట్‌గా యాపిల్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ ఏడాది విలియమ్స్ సీవోవో పదవి నుంచి వైదొలగినా.. సీఈవో టిమ్ కుక్‌తో కలిసి కొంతకాలం పనిచేయనున్నారు. దీంతోపాటు డిజైన్ టీమ్, యాపిల్ వాచ్, కంపెనీ హెల్త్ ఇనీషియేటివ్‌ను పర్యవేక్షించనున్నారు. కానీ, డిజైన్ టీమ్ మాత్రం టిమ్ కుక్‌కు రిపోర్టింగ్ చేయనుంది.

"జెఫ్‌తో కలిసి సుదీర్ఘకాలం పనిచేశాను. అతడు లేకుండా నేడు యాపిల్ ఇలా ఉండేది కాదు. ఆయన ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైన పంపిణీ వ్యవస్థను సృష్టించారు. యాపిల్ వాచ్ లాంచింగ్.. దాని డెవలప్‌మెంట్ పర్యవేక్షించారు. ఇక యాపిల్ హెల్త్ వ్యూహాన్ని రూపొందించారు. అద్భుతమైన దార్శనికతతో మా డిజైనర్స్ బృందానికి నాయకత్వం వహించారు" అని సీఈవో టిమ్ కుక్ పేర్కొన్నారు. ఇక జెఫ్ విలియమ్స్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి తన మిత్రులు, కుటుంబంతో అధిక సమయం గడిపేలా ప్లాన్ చేసుకొన్నట్లు చెప్పారు.

# మోటోరొలా నుంచి జీ96..

# ధర, పూర్తి వివరాలపై లుక్కేయండి

2 ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ మోటోరొలా దేశీయ మార్కెట్‌లోకి మరో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మోటో జీ96 5జీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జనరేషన్ 2 ప్రాసెసర్, 50 ఎంపీ ప్రధాన కెమెరా, 5,550 ఎంఏహెచ్ బ్యాటరీతో తీసుకొచ్చారు.

మోటో జీ96 5జీ ఫోన్‌లో 6.67 అంగుళాల ఫుల్ %ఎణ%ం 10-బిట్ 3డీ కర్వ్‌డ్ %జూూజుణ% డిస్‌ప్లే ఇచ్చారు. 144%ఎఓ% రిఫ్రెష్‌రేట్‌తో, 1,600 నిట్స్ బ్రైట్‌నెట్ కలిగిఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్‌తో వస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పని చేస్తుంది. మూడేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్లు ఇస్తామని కంపెనీ తెలిపింది. ఐపీ 68 రేటింగ్‌తో దీన్ని తీసుకొచ్చారు.



కెమెరా విషయానికొస్తే.. 50 ఎంపీ సోనీ %లావ్ఋ 700జ% ప్రధాన కెమెరా, 8 ఎంపీ అల్ట్రావైడ్ షూటర్ ఇచ్చారు. ఏఐ ఫొటో ఎన్‌హాన్స్‌మెంట్ వంటి ఏఐ ఫీచర్లు దీనికి జోడించారు. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ఇందులో 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 33%ఔ% వైర్డ్ టర్బో పవర్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

మోటో జీ96 5జీ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8%+దీ ం 128+దీ% వేరియంట్ ధర రూ.17,999గా నిర్ణయించారు. 8%+దీ ం 256+దీ% వేరియంట్ ధర రూ. 19,999గా కంపెనీ పేర్కొంది. జులై 16 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయని తెలిపింది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్ వేదికగా ఈ ఫోన్‌ను కొనుగోలు చేయొచ్చు.

# ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్

అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ వినూత్న వ్యూహాలతో సంపదను పెంచుకున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల సంఖ్య 2025లో 3028కి పెరగడం ఇందుకు నిదర్శనం. వీరి మొత్తం సంపద విలువ 16.1 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. 2025 జులైకు సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఎలాన్‌మస్క్ ప్రపంచ అగ్రగామి కుబేరుడిగా కొనసాగుతున్నారు. అయితే ఈ ఏడాది జూన్‌తో పోలిస్తే ఆయన సంపద విలువ 16 బి. డాలర్లు తగ్గి 407 బి. డాలర్ల (రూ. 34.6 లక్షల కోట్ల)కు పరిమితమైంది. 2024 మేలో 400 బి. డాలర్ల మైలురాయిని అధిగమించిన తొలి కుబేరుడిగా నిలిచినప్పటి నుంచీ, మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

ఒరాకిల్ సహ వ్యవస్థాపకులు లారీ ఎలిసన్ నాలుగో స్థానం నుంచి రెండో స్థానానికి ఎదిగారు. జూన్‌తో పోలిస్తే ఒరాకిల్ షేరు 32% రాణించడంతో, 56 బి. డాలర్లను జత చేసుకున్నారు.

ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీ ఎన్‌విడియాకు సీఈఓ, సహవ్యవస్థాపకుడిగా ఉన్న జెన్సెక్ హువాంగ్ సంపద విలువ 20 బి. డాలర్లు పెరగడంతో, 11వ స్థానం నుంచి 10వ స్థానానికి చేరారు.

అగ్రగామి 10 మంది కుబేరుల సంపద విలువ జూన్ 1తో పోలిస్తే 100 బిలియన్ డాలర్లు అధికమై 2 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. వీరిలో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (ఫ్రాన్స్) మినహా, ఇతరులంతా అమెరికన్లే.

# ఇంగ్లాండ్‌తో పోరు..
# లార్డ్స్‌లో ఆ ముగ్గురు కలిస్తే..




ఇంగ్లాండ్‌కు వచ్చిన దగ్గర నుంచి భారత్‌కు ఒకే సమస్య అదే బౌలింగ్! బుమ్రా తప్ప బౌలింగ్‌లో దళంలో ఇంపాక్ట్ చూపించే బౌలర్ లేడనే వేదన. కానీ రెండు టెస్టులు ముగిశాక భారత అభిమానులకు ఓ భరోసా వచ్చింది. బుమ్రా తో పాటు మరో ఇద్దరు బౌలర్లు కుదురుకున్నారు. బుమ్రా గైర్హాజరైన రెండో టెస్టులో ఆకాశ్‌దీవ్(, సిరాజ్ అదరగొట్టి ఇంగ్లాండ్ లైనప్‌ను కూల్చారు. గురువారం లార్డ్స్‌లో ఆరంభమయ్యే మూడో టెస్టుకు బుమ్రా కూడా వస్తున్నాడు. లార్డ్స్‌లో ఈ ముగ్గురు కలిస్తే ఎలా ఉంటుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

పని నిర్వహణలో భాగంగా బుమ్రాకు రెండో టెస్టుకు విశ్రాంతి ఇచ్చింది భారత మేనేజ్‌మెంట్. నిజానికి ఇదో పెద్ద సాహసం. ఎందుకంటే అప్పటికే భారత్ తొలి టెస్టు ఓడిపోయింది. కానీ బర్మింగ్‌హామ్ కంటే లార్డ్స్‌లో బుమ్రాను దించడం నయమని భావించింది. ఇక్కడ పిచ్ పేసర్లకు అనుకూలం కాబట్టి తమ ఉత్తమ బౌలర్ అయిన బుమ్రాను అక్కడే ఆడించాలనుకుంది. రెండో టెస్టు ముగిసిన తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిలకూడా ఈ విషయాన్ని వెల్లడించాడు. దీంతో రెండో టెస్టులో ఆడిన జట్టులో ప్రసిద్ధ్ కృష్ణ రిజర్వ్ బెంచ్‌కే పరిమితం కావడం లాంఛనంగా కనిపిస్తోంది. బుమ్రాకు తోడు ఆకాశ్ దీప్, సిరాజ్ భారత పేస్ దళంలో ఉంటారు. బర్మింగ్‌హామ్‌లో ఆకాశ్ దీప్ 10 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. తనను పక్కన పెట్టే పరిస్థితి రాకుండా చేసుకున్నాడు. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను కట్టడి చేశాడు. జోరు మీదున్న ఈ ఇద్దరికి ఇప్పుడు బుమ్రా కలిస్తే లార్డ్స్‌లో ప్రత్యర్థికి కష్టమేననేది విశ్లేషకుల అంచనా.

ఇంగ్లాండ్ ప్లేయర్లలో కొంతమంది కూడా ఇదే విషయంపై కాస్త ఆందోళనగా ఉన్నట్లు సమాచారం. సాధారణంగా స్వింగ్, సీమ్ ఉండే లార్డ్స్ పిచ్‌పై తొలి రోజు నుంచే బంతి మూవ్ అవుతూ ఉంటుంది. బ్యాటర్లు కుదురుకోవడం అంత తేలిక కాదు. ఆఫ్‌సైడ్ బంతులను వెంటాడితే బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా, ఆకాశ్ దీప్ బౌలింగ్ దాడిని ఆరంభిస్తే.. సిరాజ్ ఛేంజ్ బౌలర్‌గా బరిలో దిగే అవకాశాలున్నాయి. బుమ్రా గాయాలను దృష్టిలో ఉంచుకుని అతడిపై ఎక్కువ భారం పడకుండా స్పెల్స్ వేయించాలనేది భారత జట్టు () వ్యూహం. ప్రస్తుతం ఉన్న స్థితిలో బుమ్రా సుదీర్ఘ స్పెల్స్ వేయలేడు. కానీ సిరాజ్ ఆ పాత్రను పోషించగలడు. బర్మింగ్‌హామ్ టెస్టులో అతడు సుదీర్ఘంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చాడు. లార్డ్స్‌లోనూ అతడే ఎక్కువ ఓవర్లు వేసే అవకాశం ఉంది.

ఒకవేళ ముగ్గురు పేసర్లపై సమాన భారం పడేలా చూసుకోవాలని అనుకుంటే మాత్రం ఒక పేస్ ఆల్‌రౌండర్ అవసరం అవుతాడు. రెండో టెస్టులో ఆల్‌రౌండర్ కోటాలో చోటు దక్కించుకున్న నితీష్‌కుమార్ రెడ్డి (%చీళ్‌అంష్ట్ర ఖబఎఖతీ =వ౨౨ఎ%)విఫలమయ్యాడు. బ్యాటింగ్‌లో విఫలమైన అతడు.. బౌలింగ్‌లో చాలా తక్కువ ఓవర్లే వేశాడు. అందుకే అతడి స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. అప్పుడు ఒత్తిడి తగ్గి బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ మరింత ప్రభావవంతంగా బంతులు వేసే అవకాశం ఉంది. లార్డ్స్‌లో ఆకాశ్ దీప్ బౌలింగ్ మరింత కీలకం కానుంది. బ్యాక్ ఆఫ్ లెంగ్త్, ఫుల్లర్‌లెంగ్త్‌తో బంతులు వేస్తూ బ్యాటర్లకు పరీక్ష పెడుతున్న ఆకాశ్ దీప్ తొలి సెషన్లో ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఇక బంతి కాస్త నలిగాక రివర్స్ స్వింగ్ చేయగల సత్తా సిరాజ్ ఉంది. ఏ పరిస్థితుల్లోనైనా వికెట్లు తీయగల సామర్థ్యం బుమ్రాకు ఉంది. అందుకే ఈ ముగ్గురి కాంబినేషన్‌పై అభిమానులకు బాగా నమ్మకం ఉంది. ఒకవేళ పిచ్ కండిషన్‌ను దృష్టిలో ఉంచుకుని నలుగురు పేసర్లు కావాలని భారత్ భావిస్తే.. జట్టులో అర్షదీప్ సింగ్ (%ూతీంష్ట్రనవవజూ ాఱఅస్త్రష్ట్ర%) చేరే అవకాశాలు ఉన్నాయి. ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ కచ్చితంగా ఇంగ్లిష్ బ్యాటర్లకు సమస్యలు సృష్టించగలడు.. బుమ్రా దళం ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను ఎలా కట్టడి చేస్తుందో అని లార్డ్స్‌లో మూడో టెస్టు ఆరంభం కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

# అగ్రస్థానంలోకి హ్యారీ బ్రూక్.. 15 స్థానాలు
# ఎగబాకి టాప్-10లోకి శుభ్‌మన్ గిల్




టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి దూసుకొచ్చాడు. ఏకంగా 15 స్థానాలు ఎగబాకి 6వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టు గిల్ డబుల్ సెంచరీ (269), సెంచరీ (161)తో విరుచుపడ్డ సంగతి తెలిసిందే. మరోవైపు, జో రూట్ (868)ని వెనక్కినెట్టి ఇంగ్లాండ్‌కే చెందిన హ్యారీ బ్రూక్ (886) కొత్త నంబర్ బ్యాటర్‌గా అవతరించాడు. యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా.. రిషభ్ పంత్ ఒక స్థానం కిందకు వెళ్లి ఏడో ప్లేస్‌లో ఉన్నాడు. భారత్‌తో జరిగిన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం (184) బాదిన ఇంగ్లాండ్ వికెట్‌కీపర్ జేమీ స్మిత్ 16 స్థానాలు ఎగబాకి 10వ స్థానానికి దూసుకొచ్చాడు. ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 10 నుంచి లార్డ్స్ వేదికగా మూడో టెస్టు ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే.

# నా నుంచి అప్పుగా లక్షలు తీసుకుంది:
# కేసు పెట్టిన మహిళపై యశ్ ఆరోపణలు



మహిళను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలను ఎదుర్కొంటున్న క్రికెటర్ యశ్ దయాళ్ (పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. దయాళ్‌తో తాను అయిదేళ్లపాటు బంధంలో ఉన్నానని, పెళ్లి చేసుకుంటానన్న మోసపూరిత హామీతో అతడు తనతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడని సదరు మహిళ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసింది. శారీరకంగా, మానసికంగా అతడు తనను వేధించాడని ఆమె పేర్కొంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కేసు నమోదైంది. అయితే, తనకే ఆమె భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వాలని యశ్ దయాళ్ ఆరోపణలు గుప్పించాడు. ఈ క్రమంలో ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో మహిళపై ఫిర్యాదు చేశాడు. తన ఐఫోన్, ల్యాప్‌టాప్ దొంగిలించిందని పేర్కొన్నాడు.

"2021లో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మహిళతో పరిచయమైంది. అప్పట్నుంచి మాట్లాడుకుంటూ ఉన్నాం. ఈ క్రమంలో నా నుంచి తన, కుటుంబ సభ్యుల చికిత్స పేరుతో రూ. లక్షల సొమ్మును అప్పుగా తీసుకుంది. తిరిగి చెల్లిస్తానని చెప్పినా ఇప్పటి వరకు ఇవ్వలేదు. షాపింగ్ కోసమూ నా దగ్గర అప్పు చేసింది. ఇందుకు సంబంధించి ఆధారాలన్నీ నా దగ్గర ఉన్నాయి. ఆమెతోపాటు ఆమె కుటుంబానికి చెందిన ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నా. మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానం ఉంది" అని యశ్ దయాళ్ మూడు పేజీల ఫిర్యాదులో పేర్కొన్నాడు. మహిళ తనపై పెట్టిన కేసుకు సంబంధించి లీగల్ చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా యశ్ దయాళ్ వెల్లడించాడు.

# గొప్ప లక్ష్యం కోసం తారలంతా ఒక్కటై..



: లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో టెస్టు మ్యాచ్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఇప్పటికే అక్కడికి చేరుకున్న భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ కూడా మొదలెట్టేశారు. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజాలతో కలిసి ఓ ఫొటోషూట్‌లో పాల్గొన్నారు. ఆ ఫొటోను బీసీసీఐ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ 'యూ వుయ్‌కెన్' ఛారిటీ కోసం వీళ్లంతా ఒక్క చోటుకు చేరారు. ఇందులో సచిన్ తెందూల్కర్, కెవిన్ పీటర్సన్, అజిత్ అగార్కర్, బ్రియాన్ లారా తదితరులు హాజరయ్యారు.

కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు..

యువరాజ్ ఛారిటీ నిధుల కోసం నిర్వహించిన చర్చా కార్యక్రమంలో విరాట్ కోహ్లీ, రవిశాస్త్రి, డారెన్ గాఫ్, క్రిస్ గేల్ పాల్గొన్నారు. టెస్టు క్రికెట్ నుంచి రిటైర్‌మెంట్ అయ్యాక తొలిసారి క్రికెట్ స్టార్లతో కలిసి విరాట్ పాల్గొనడం ఇదే తొలిసారి. ఈసందర్భంగా కోహ్లీ తన టెస్టు కెరీర్‌ను ముగించాల్సిన సమయం వచ్చిందని చెప్పేందుకు 'గడ్డం' రంగును ఉదహరిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. "నేను రెండు రోజుల కిందట నా గడ్డానికి రంగు వేసుకున్నా. ప్రతి నాలుగు రోజులకొకసారి మన గడ్డం రంగు మార్చుకోవాలా? వద్దా? అనేది తెలుస్తుంది" అని తన కెరీర్ గురించి ఓ అవగాహన ఉందని కోహ్లీ చెప్పకనే చెప్పాడు.

కోహ్లీతో అనుబంధంపై రవిశాస్త్రి

"నిజాయతీగా చెప్పాలంటే నేను ఒకవేళ కోహ్లీతో కలిసి పనిచేయకపోతే టెస్టు క్రికెట్‌లో ఏం జరిగిందో అది సాధ్యమయ్యేది కాదు. మా ఇద్దరి మధ్య ప్రతి విషయంపై స్పష్టత ఉండేది. ప్రతి ఒక్క క్రికెటర్ తన కెరీర్‌లో ఎదగాలని అనుకోవడం సహజమే. అతడు ఇచ్చినట్లుగా ఎవరూ నాకు మద్దతు ఇవ్వలేదు. ప్రెస్ కాన్ఫరెన్స్‌ల్లో బుల్లెట్ల లాంటి ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు. నా క్రికెట్ ప్రయాణంలో భాగమైనందుకు ఎప్పుడూ అతడికి రుణపడి ఉంటా" అని మాజీ కోచ్ రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

# లార్డ్స్ టెస్టు.. టీమ్‌ఇండియా కెప్టెన్
# గిల్ ముందున్న రికార్డులివే




లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో మూడో టెస్టు మ్యాచ్ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. తొలి టెస్టులో ఓటమి అనంతరం రెండో మ్యాచ్‌లో పుంజుకొన్న టీమ్ఇండియా విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ భారీ డబుల్ సెంచరీతోపాటు శతకం చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈక్రమంలో గిల్ కోసం రికార్డులు ఎదురుచూస్తున్నాయి.

శుభ్‌మన్ గిల్ (%ూష్ట్రబఎఖఅ +అశ్రీశ్రీ%) ప్రస్తుతం 2 మ్యాచుల్లో 585 పరుగులు చేశాడు. మరో 18 పరుగులు చేస్తే భారత్ తరఫున ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. 2002లో రాహుల్ ద్రవిడ్ (602) మూడు సెంచరీల సాయంతో పరుగులు రాబట్టాడు.

ఇక 9 పరుగులు చేస్తే చాలు.. ఇంగ్లాండ్‌లో ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా గిల్ నిలుస్తాడు. విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. 2018లో జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ వంటి బౌలర్లను ఎదుర్కొని కోహ్లీ 593 పరుగులు చేశాడు. మరో 71 పరుగులు చేస్తే కోహ్లీ (655) పేరిటే ఉన్న ఇంగ్లాండ్‌పై అత్యధిక పరుగులు చేసిన సారథిగానూ గిల్ నిలుస్తాడు.


ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ సునీల్ గావస్కర్. ఈ క్రికెట్ దిగ్గజం 1971లో వెస్టిండీస్‌పై నాలుగు మ్యాచుల్లో 774 పరుగులు చేశాడు. అంటే.. గిల్ మరో 190 పరుగులు చేస్తే గావస్కర్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఇంకా మూడు టెస్టులు ఆడాల్సిన క్రమంలో అదేమంత పెద్ద కష్టమేమీ కాదు.

ఇంగ్లాండ్‌పై (ఎక్కడైనా సరే) అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా గిల్ నిలవాలంటే ఇంకా 128 పరుగులు చేయాలి. అప్పుడు యశస్వి జైస్వాల్ రికార్డును గిల్ బ్రేక్ చేయొచ్చు. గతేడాది భారత్ వేదికగా జరిగిన టెస్టు సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై యశస్వి 712 పరుగులు చేశాడు.

ఒకే టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన అంతర్జాతీయ క్రికెటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్. ఈ ఆసీస్ దిగ్గజం ఇంగ్లాండ్‌పై 1930లో ఐదు టెస్టుల సిరీస్‌లో ఏకంగా 974 పరుగులు చేశాడు. అంతకుముందు ఆసీస్‌పై ఇంగ్లాండ్ ప్లేయర్ వాలీ హమ్మోండ్ 908 పరుగులు (1928-29) చేశాడు. ఇప్పటివరకు వీరిద్దరే 900ం స్కోర్లు చేసిన బ్యాటర్లు. ప్రస్తుతం భారత సారథి రెండు టెస్టుల్లోనే 585 పరుగులు చేశాడు. ఇంకా మూడు టెస్టులు మిగిలిఉన్నాయి. మరో 390 పరుగులు చేస్తే బ్రాడ్‌మన్‌ను అధిగమించే అవకాశం ఉంది.

భారత్ తరఫున లార్డ్స్‌లో ఇషాంత్ శర్మ (7/74) ఒక ఇన్నింగ్స్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు. 2014లో ఈ ఫీట్ సాధించాడు. అప్పటినుంచి మరెవరూ రికార్డును బ్రేక్ చేయలేదు. లార్డ్స్ పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, సిరాజ్ మంచి ఫామ్‌లో ఉన్నారు.

# టెక్సాస్‌తో క్వాలిఫయర్ మ్యాచ్ రద్దు.. మేజర్ లీగ్ ఫైనల్‌కు వాషింగ్టన్



మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీ కీలక సమయంలో వరుణుడు ప్రభావం చూపించాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్ - టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న గ్లెన్ మ్యాక్స్‌వెల్ నాయకత్వంలోని వాషింగ్టన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే, డుప్లెసిస్ కెప్టెన్‌గా ఉన్న టెక్సాస్‌కు మరో ఛాన్స్ ఉంది. శాన్ ఫ్రాన్సిస్కో - ఎంఐ న్యూయార్క్ మధ్య గురువారం వేకువ జామున ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టుతో టెక్సాస్ సూపర్ కింగ్స్ జులై 12న జరగబోయే ఛాలెంజర్ మ్యాచ్‌లో తలపడనుంది. ఆ తర్వాత జులై 14న ఫైనల్ జరగనుంది.

# అదొక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లా ఫీలయ్యా: సమంత



మానసిక, శారీరక ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై 'టేక్ 20 హెల్త్' వేదికగా అవగాహన కల్పిస్తున్నారు నటి సమంత ( ఆయా రంగాలకు చెందిన నిపుణులను ఇంటర్వ్యూ చేయడమే కాకుండా తన జీవితానికి సంబంధించిన పలు అంశాలనూ అందులో పంచుకుంటున్నారు. ఈక్రమంలోనే కొన్నిరోజుల క్రితం 'బయోహ్యాకింగ్'పై జరిగిన చిట్‌చాట్‌లో సమంత ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. ఒకానొక సమయంలో మొబైల్‌కు తాను ఎంతగా ఎడిక్ట్ అయ్యారో చెప్పారు. ఫోన్ లేకుండా తాను ఉండలేకపోయేదానినని తెలిపారు. అదొక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లా ఫీలయ్యానన్నారు. ఆ అలవాటును తాను ఏవిధంగా అధిగమించారో వెల్లడించారు.

"వ్యక్తిగత జీవితానికి సంబంధించి నేను ఎన్నో మార్పులు చేసుకున్నాను. నాకంటూ ఒక ప్రత్యేకమైన రొటీన్ ఏర్పాటుచేసుకుని.. దానిని ఫాలో అవుతున్నా. అందుకు సంతోషంగా ఉన్నా. ఫోన్ విషయంలో మాత్రం తొలుత నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. ఫోన్ వాడకానికి బాగా అలవాటు పడ్డా. ఒకానొక సమయంలో ఇది కరెక్టేనా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. ఆ అలవాటు నుంచి బయటపడేందుకు డిజిటల్ డిటాక్స్ ఫాలో

%షుఘ.వవఋుఎబ.అవ్

అయ్యా. ఎవరితోనూ మాట్లాడకుండా, ఫోన్ చూడకుండా, ఇతరులను కలవకుండా.. ఇలా సుమారు మూడు రోజులపాటు ఉండాలని నిర్ణయించుకున్నా. అలా కొన్నిరోజులపాటు పాటించిన తర్వాత ఎంతో మారా" అని సమంత తెలిపారు. సమంత ప్రస్తుతం నటిగానే కాకుండా నిర్మాత, వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. 'సాకి' దుస్తుల బ్రాండ్‌తోపాటు సీక్రెట్ ఆల్కమిస్ట్ అనే బ్యూటీ, కాస్మొటిక్స్, పర్సనల్ కేర్ సంస్థ సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

# వెనక్కి తగ్గిన సెన్సార్.. అనుపమ చిత్రానికి 96 కట్స్ అవసరం లేదు..



కేంద్రమంత్రి, నటుడు సురేశ్ గోపి, నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' . ఈ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఇంతకాలం అభ్యంతరం వ్యక్తం చేసిన బోర్డ్ ఇప్పుడు వెనక్కి తగ్గింది. ముందు చెప్పిన విధంగా 96 కట్స్ వద్దని కేవలం రెండే మార్పులు చేయమని కోరింది. ఈ మేరకు సెన్సార్ బోర్డ్ తరఫు న్యాయవాది కేరళ హైకోర్టులో తన వాదన వినిపించారు. సినిమా టైటిల్ విషయంలో చిన్న మార్పు చేయమని కోరారు. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అని కాకుండా ఇందులో హీరోయిన్ పేరుకు అద్దం పట్టేలా 'వి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' లేదా 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'గా టైటిల్ మార్చమని తెలిపారు. సినిమాలోని ఓ కోర్టు సన్నివేశంలో హీరోయిన్ పేరును మ్యూట్ చేయమని కోరారు. అలా కాని పక్షంలో ఇదే తరహా సన్నివేశాలు భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉందని.. కొన్ని మతాలవారి సెంటిమెంట్స్‌కు అది ఇబ్బంది కలిగించవచ్చని వివరించారు. బోర్డు తరఫు న్యాయవాది వాదనలు విన్న న్యాయస్థానం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని చిత్రబృందాన్ని ఆదేశించింది.

అసలు వివాదం ఏమిటంటే..:

థ్రిల్లర్ కథాంశంతో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రాన్ని ప్రవీణ్ నారాయణన్ రూపొందించారు. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు. కోర్ట్‌రూమ్ డ్రామా మూవీ విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీతాదేవి మరో పేరు జానకి కావడం, సినిమాలో లైంగిక దాడికి గురైన మహిళ పాత్రకు ఆ పేరు పెట్టడం సమంజసం కాదని సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి తెలిపింది. సినిమా పేరు మార్చాలని కోరింది. అంతేకాకుండా, పలు కట్స్ సూచించింది. సెన్సార్ నిర్ణయంపై టీమ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. జానకి అనే పేరు మారిస్తే.. సినిమాలో చాలామార్పులు చేయాల్సి ఉంటుందని అది వీలుపడదని తెలిపింది. ఈ క్రమంలోనే సెన్సార్ జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు.

# దేవుడు నన్ను ప్రధానిని చేయడు: కంగనా రనౌత్



తాను రాజకీయ జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించలేకపోతున్నానన్నారు ఎంపీ కంగనా రనౌత్ ( . ప్రజలు తన దృష్టికి తీసుకువస్తోన్న సమస్యలపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తాను ఒకప్పుడు నాస్తికురాలినని తర్వాత ఆధ్యాత్మిక ప్రయాణం వైపు వచ్చానని తెలిపారు.

"నేను రాజకీయ జీవితాన్ని ఆస్వాదించలేకపోతున్నాను. ఈ రంగం చాలా భిన్నమైనది. ఇది నా నేపథ్యం కాదు. నేను మహిళల హక్కుల కోసం పోరాడాను. ప్రజలు నా దృష్టికి తీసుకువస్తోన్న సమస్యలు చూసి ఆశ్చర్యం కలుగుతోంది. నేను ఎంపీని.. కానీ, ప్రజలు నా వద్దకు పంచాయతీస్థాయి సమస్యలు తీసుకువస్తున్నారు. రోడ్లు బాగాలేవని చెబుతుంటారు. అది రాష్ట్ర ప్రభుత్వం స్థాయిదని నేను చెప్పినప్పటికీ వారు అర్థం చేసుకోరు. 'మీ సొంత డబ్బును ఉపయోగించి సమస్యను పరిష్కరించండి' అని అంటారు" అంటూ కంగనా అసహనం వ్యక్తంచేశారు.

మీరు రాజకీయ రంగంలో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలనుకుంటున్నారా.. ప్రధాని కావాలన్న లక్ష్యం ఏమైనా ఉందా..? అనే ప్రశ్నకు కంగనా సమాధానమిచ్చారు. "నేను భారత ప్రధాని పదవికి సమర్థురాలినని అనుకోవడం లేదు. ఆ కోరిక కూడా నాకు లేదు. దేవుడు నన్ను ప్రధానిని చేయడు. సామాజిక సేవ నా నేపథ్యం కాదు. పూర్తిగా ప్రజాసేవకు అంకితమయ్యే మనస్తత్వం నాది కాదు. నాకు లగ్జరీ సదుపాయాలను అనుభవించాలనే స్వార్థం కూడా ఉంది. నేను జీవించిన జీవితం అలాంటిది. దేవుడు నన్ను ఏ ఉద్దేశంతో ఈ రంగంలోకి పంపాడో నాకు తెలియదు. నా జీవితాన్ని త్యాగం చేసే ఉద్దేశం నాకు లేదు. అలాంటి జీవితం నాకు నచ్చదు" అని కంగనా తెలిపారు.

గత కొన్ని రోజులుగా కంగనా వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. హిమాచల్ ప్రదేశ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఆమె అక్కడి ప్రజలకు సహాయం చేయడానికి తాను కేంద్ర మంత్రిని కాదని.. విపత్తు నిర్వహణ నిధులు అందించడానికి తన దగ్గర డబ్బు లేదని చెప్పడం రాజకీయంగా దుమారం రేపింది.

# స్టార్‌హీరో కొత్త సినిమా.. గుర్తు పట్టలేని విధంగా ఫస్ట్‌లుక్

FONT SIZE



: కన్నడ స్టార్‌హీరో శివ రాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' ( 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ హేమంత్ ఎం రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. డాలీ ధనుంజయ కీలక పాత్రలో కనిపించనున్నారు. శివన్న పుట్టినరోజు (జులై 12)ను పురస్కరించుకొని తాజాగా ఈ సినిమా నుంచి ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నెట్టింట షేర్ చేసింది. వయసు మీద పడిన వ్యక్తిగా.. సూట్ ధరించి.. చేతిలో తుపాకీతో ఆయన రెట్రో లుక్ ఒకప్పటి నటులను గుర్తు చేసేలా ఉంది. వైశాక్ గౌడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 1970 నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుందని సమాచారం. తెలుగు, కన్నడ భాషల్లో ఈ సినిమా సిద్ధమవుతోంది.

హేమంత్ ఎం రావు రూపొందించిన గత చిత్రం 'సప్తసాగరదాచే ఎల్లో' సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదే చిత్రాన్ని తెలుగులో 'సప్త సాగరాలు దాటి' పేరుతో విడుదల చేశారు. రెండు భాగాలుగా ఈసినిమా విడుదలైంది. దీని తర్వాత ఆయన శివ రాజ్‌కుమార్‌తో 'భైరవన కొనే పాట' అనే సినిమా ప్రకటించారు. 14వ శతాబ్దంలో జరిగే యాక్షన్ డ్రామాగా దీనిని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా విడుదలైనప్పటికీ.. అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఈ క్రమంలోనే వీరిద్దరి కాంబోలో '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' ( ఫిక్స్ అయింది. మరోవైపు, వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు శివ రాజ్‌కుమార్. ప్రస్తుతం ఆయన 'ఉత్తరకాండ', '45', 'పెద్ది', 'జైలర్ 2' చిత్రాల్లో నటిస్తున్నారు.

# రూ.77 లక్షలు మోసం.. అలియా భట్ మాజీ అసిస్టెంట్ అరెస్ట్



: బాలీవుడ్ నటి అలియా భట్ %) మాజీ వ్యక్తిగత సహాయకురాలు వేదిక ప్రకాశ్‌శెట్టిని పోలీసులు అరెస్ట్ చేశారు. అలియా పేరుతో ఆమె దాదాపు రూ.77 లక్షలు మోసానికి పాల్పడినట్లు తెలిపారు. అలియా నిర్మాణసంస్థ ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్నప్పుడు వేదిక ఈ అక్రమాలకు పాల్పడింది.

2021 నుంచి 2024 వరకూ అలియా వ్యక్తిగత సహాయకురాలిగా వేదిక పని చేసింది. నటికి సంబంధించిన ఫైనాన్షియల్ డాక్యుమెంట్లు, పేమెంట్స్, షెడ్యూల్ ప్లానింగ్‌లను చూసుకునేది. ఉద్యోగంలో చేరిన ఏడాది తర్వాత నుంచే నకిలీ బిల్లులు సృష్టించి అలియా సంతకాన్ని మార్ఫింగ్ చేసి ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నటి తల్లి, నటి, దర్శకురాలు సోనీ రజ్దాన్ ఫిర్యాదు చేయడంతో చీటింగ్ కేసు కింద వేదికను అరెస్ట్ చేశారు.

నకిలీ బిల్లులు తయారుచేసి అలియాతో సంతకాలు చేయించి డబ్బును స్వాహా చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అలియా సంతకం చేసిన తర్వాత వేదిక ఈ మొత్తాన్ని తన స్నేహితుల అకౌంట్‌కు పంపి.. తర్వాత వినియోగించేదని పోలీసులు తెలిపారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో చిరు - ప్రభాస్ హంగామా



'సంక్రాంతికి వస్తున్నాం' విజయం తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవితో (%జష్ట్రఱతీఱఅయవవజఱ%) చేతులు కలిపారు దర్శకుడు అనిల్ రావిపూడి. వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ 'మెగా 157' (వర్కింగ్ టైటిల్) సినిమా ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడీ చిత్ర 157) కొత్త షెడ్యూల్ ఆర్ఎఫ్‌సీలో కొనసాగుతోంది. ప్రస్తుతం దీనిలో భాగంగా చిరంజీవితో పాటు ముఖ్య తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. ఇందులో హీరో వెంకటేశ్ ) ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఆయన కూడా ఈ చిత్ర సెట్స్‌లోకి అడుగు పెట్టనున్నారు. ఇది వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన కుటుంబ కథా చిత్రంగా ముస్తాబవుతోంది. చిరు దీంట్లో శంకర్ వరప్రసాద్ అనే పాత్రలో అలరించనున్నారు. నయనతార కథానాయిక. కేథరిన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిసింది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ డిసెంబరులో 'ది రాజాసాబ్'గా సినీప్రియుల్ని పలకరించనున్నారు కథానాయకుడు ప్రభాస్. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు.

సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ప్రస్తుతం ఆర్ఎఫ్‌సీలో చకచకా చిత్రీకరణ చేసుకుంటోంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా ప్రభాస్‌తో పాటు వీటీవీ గణేశ్, ప్రభాస్ శ్రీను తదితర కీలక తారాగణంపై ఫన్నీ సీన్స్ తెరకెక్కిస్తున్నారు. ఈ వారాంతం వరకు ఇక్కడే చిత్రీకరణ కొనసాగనుంది. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రెండు కోణాల్లో సాగే పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది.

# యవ్వనం పదిలం!

వయసు పెరిగేకొద్దీ అనుభవం ఇనుమడిస్తుంది. కానీ, శారీరకంగా కొన్ని మార్పులు జరుగుతుంటాయి. కండ్ల కింద క్యారీ బ్యాగులు వస్తాయని కొందరికి భయం. బుగ్గలు జారిపోతాయని ఇంకొందరిలో అనుమానం! జుట్టు నెరిసిపోతుందని కంగారు పడుతుంటారు మరికొందరు. పెరిగిన వయసు కనిపించకుండా మేకప్‌ను నమ్ముకుంటుంటారు. అయితే, సరైన డైట్ ఫాలో అయితే%ొ% వయసుతో వచ్చే శారీరక మార్పులను కొంతవరకు నియంత్రించవచ్చు. యవ్వనాన్ని మరికొంత కాలం కాపాడుకోవచ్చు.



బ్లూబెర్రీలు యాంటీ ఏజింగ్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం నిగారించేలా చేస్తాయి. శారీక మార్పులను అధిగమించేందుకు దోహదపడతాయి.

చిలగడదుంప, క్యారెట్, గుమ్మడికాయల్లో బీటా- కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇవి వయసు కారణంగా శరీరంలో వచ్చే మార్పులను నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. చర్మాన్ని పట్టులా ఉంచుతాయి. కండ్లలో కాంతి తగ్గకుండా చూస్తాయి.

ఆకుకూరలు రెగ్యులర్‌గా తినడం వల్ల ముఖవర్చస్సు తగ్గకుండా ఉంటుంది.

కీరదోస కూడా యాంటీ ఏజింగ్ ఫుడ్. ఇందులో నీరు ఎక్కువగా ఉండటం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.

ప్రతిరోజూ పాలలో గుప్పెడు బాదం నానబెట్టుకొని తింటే%ొ% యవ్వనం నిత్య నూతనంగా మారుతుంది.

విటమిన్ -సి అధికంగా ఉండే బ్రకోలీ తింటే చర్మంపై ముడతలు మాయమవుతాయి. చర్మం పొడిబారే సమస్య దరిచేరదు.

యాంటీ-ఏజింగ్‌కు సాల్మన్ చేపలు బాగా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

# పిల్లలను కాపాడే నిద్ర టూల్

ఆరోగ్యంగానే ఉంటారు. ఎలాంటి సమస్యలూ ఉండవు. అయినా పిల్లల్లో కొందరు హఠాత్తుగా చనిపోతుంటారు. దీన్ని సడెన్ ఇన్‌ఫాంట్ డెత్ సిండ్రోమ్ (సిడ్స్) అంటారు. చాలావరకు ఏడాదిలోపు పిల్లల్లో, అదీ నిద్రలోనే ఎక్కువగా తలెత్తుతుంటుంది. దీనికి కారణమేంటనేది తెలియదు. కానీ శ్వాస తీసుకోవటాన్ని, నిద్రలోంచి మేల్కొనటాన్ని నియంత్రించే మెదడు భాగంలో సమస్యలు కారణం కావొచ్చని భావిస్తున్నారు. ఇలాంటి మరణాల నుంచి పిల్లలను కాపాడుకోవటానికి యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ పరిశోధకులు వెబ్ ఆధారిత నిద్ర నియమ (స్లీప్ ప్లానర్) టూల్ రూపొందించారు. సిడ్స్ ముప్పు గల పిల్లలను గుర్తించటానికి, నిద్రలో ఆపద తలెత్తకుండా చూసుకోవటానికిది కొత్త సాధనం కాగలదని భావిస్తున్నారు. యునిసెఫ్, నైస్‌కు చెందిన లల్లబీ ట్రస్ట్ సలహా సాయంతో పనిచేసే ఇది కాన్పు సమయంలోనే సిడ్స్ ముప్పును అంచనా వేసి చెబుతుంది. ఒకవేళ ముప్పు పొంచి ఉంటే పిల్లల భద్రత కోసం నిద్ర తీరుతెన్నులను



వివరించే నియమాలను సూచిస్తుంది. వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ స్లీప్ ప్లానర్ టూల్‌ను డాక్టర్లు, నర్సులు, కుటుంబసభ్యులతోనూ పరీక్షించారు. సిడ్స్ ముప్పు గల పిల్లల కుటుంబాలకు ఇది ఎంతగానో తోడ్పడుతోందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనిలోని సమాచారం విశ్వసనీయంగా, సముచితంగా ఉందని కుటుంబాలు పేర్కొంటున్నాయి. దీంతో ఇప్పుడు దీనిపై పెద్దఎత్తున అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఇది విజయవంతమైతే సిడ్స్ ముప్పు గల పిల్లల కుటుంబాలకు అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు.

# సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండాలంటే..!

వేసవిలో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవాలంటే జీవనశైలి మార్పులతో పాటు షుగర్ లెవెల్స్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తుండాలని నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ బాధితులు వేసవిలో అధికంగా నీరు తాగుతూ డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవాలి.



తగినంత నీరు తీసుకుంటే అధిక షుగర్‌ను శరీరం యూరిన్ ద్వారా బయటకు పంపడంతో సరైన బ్లడ్ షుగర్ లెవెల్స్ ఉండే వెసులుబాటు కలుగుతుంది. ఇక పండ్లు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్స్ వంటి గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి.

ఇవి నిదానంగా జీర్ణమవుతూ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరిస్తాయి. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోకుండా మానిటర్ చేస్తుండటం కీలకం. బ్లడ్ షుగర్ లెవెల్స్ అమాంతం పెరగకుండానే తగినంత శక్తిని అందించే తృణ ధాన్యాలు, బీన్స్ వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇక సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ కోసం ఈ టిప్స్ పాటించాలి..

# ఐరన్, క్యాల్షియం విడిగా..

శరీరం సజావుగా పనిచేయటానికి ఐరన్, క్యాల్షియం రెండూ తప్పనిసరి. హిమోగ్లోబిన్ తయారీలో ఐరన్, ఎముకలు బలంగా ఉండటానికి క్యాల్షియం తోడ్పడతాయి. అందుకే గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు, నెలసరి నిలిచిన మహిళలకు డాక్టర్లు వీటి మాత్రలు, సిరప్‌లు సూచిస్తుంటారు. అయితే చాలామంది ఈ రెండింటినీ ఒకేసారి తీసుకుంటుంటారు. ఇది తప్పు. క్యాల్షియం, ఐరన్ రెండింటికీ దగ్గరి సంబంధముంది. ఇవి ఒకదాంతో మరోటి అతుక్కొని, ఒకే గ్రాహకాల వద్ద పోటీ పడతాయి. శరీరం ఐరన్‌ను గ్రహించుకోకుండా క్యాల్షియం తీవ్రంగా అడ్డుపడుతుంది. కాబట్టి క్యాల్షియం మాత్రలను.. క్యాల్షియంతో కూడిన పాలు, పెరుగు, మజ్జిగ, పాలకూర వంటి పదార్థాలను ఐరన్‌తో కలిపి తీసుకోకుండా



ఉండటం మంచిది. కనీసం రెండు గంటల ఎడం ఉండేలా చూసుకోవాలి. ఐరన్ పరగడుపున బాగా ఒంట పడుతుంది కాబట్టి భోజనానికి ముందు తీసుకుంటే మంచిది. క్యాల్షియాన్ని భోజనంతో పాటు తీసుకోవచ్చు. తింటున్నప్పుడు విడుదలయ్యే జీర్ణాశయ ఆమ్లం దీన్ని శరీరం మరింత బాగా సంగ్రహించుకునేలా చేస్తుంది.

# రోజూ సోంపును ఇలా తీసుకుంటే మధుమేహం సులువుగా అదుపులోకి..!

మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలు ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికి మాత్రమే దీర్ఘకాలిక వ్యాధులు వచ్చేవి. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి మధుమేహం, బీపీ సమస్యలు వస్తున్నాయి. పది మందిలో నలుగురికి మధుమేహం వస్తోంది. ఈ మధుమేహం ఎక్కువైతే ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలోని అవయవాలను ఒక్కొక్కటిగా దెబ్బతీసి చివరకు ప్రాణాలను హరిస్తుంది.



అయితే ఒకసారి షుగర్ వచ్చిందంటే ఇక తగ్గించుకోవడం చాలా కష్టమని అనుకుంటారు. కానీ అది తప్పు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటిస్తే పూర్తిగా తగ్గించులేకోయినా అదుపులో మాత్రం ఉంచుకోవచ్చు. మధుమేహాన్ని సోంపు బాగా కంట్రోల్ చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి సోంపును ఎలా తీసుకోవాలో చూద్దాం..

సోంపు నీళ్లు

సోంపు వాటర్‌తో డయాబెటిక్‌ను అదుపులో పెట్టుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టడానికి క్రమం తప్పకుండా సోంపు వాటర్ తాగాలి. ఒక టేబుల్ స్పూన్ సోంపును ఒక గ్లాస్ నీటిలో కలుపుకుని తీసుకోవాలి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు సోంపు వాటర్ రెడీ చేసి పెట్టుకుని, ఉదయాన్నే పరిగడుపున తాగాలి. నీళ్లలో నానిన సోంపును కూడా నమిలి మింగేయాలి. ఇలా నిత్యం చేస్తే కచ్చితంగా షుగర్ కంట్రోల్ అవుతుంది.

సోంపు టీ

సోంపును నీటిలో కలిపి తాగడం ఇష్టంలేని వాళ్లు దాన్ని టీ రూపంలో కూడా తీసుకోవచ్చు. ఒక గ్లాస్ నీటిని వేడిచేసి అందులో ఒక చెంచా సోంపు వేయాలి. అనంతరం దాన్ని ఫిల్టర్ చేసుకుని వేడివేడిగా ఉన్నప్పుడే తాగేయాలి. రోజు ఇలా చేస్తే మధుమేహం అదుపులోకి రావడం ఖాయం.

సోంపును నేరుగా తినడం

చాలా మందికి సోంపు తినడం అలవాటే. షుగర్ ఉన్న వాళ్లు సోంపు తింటే త్వరగా అదుపులోకి వస్తుంది. రోజులో నాలుగు సార్లు ఏదైనా తిన్న తర్వాత సోంపును నమిలి మింగాలి. ఇలా తరచూ చేస్తే కచ్చితంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దాంతో పాటే రక్తంలో షుగర్ స్థాయిలు కూడా కంట్రోల్ అవుతాయి.

# శిశువు మెదడుకు తల్లిపాల బలం

బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయి. ఆరు నెలలు వచ్చేవరకు శిశువుకు తల్లిపాలు తప్ప మరోటి ఇవ్వాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతుంటారు కూడా. వీటి గొప్పతనం గురించి మరో సంగతి బయటపడింది. చనుబాలలోని మేయో-ఇనాసిటోల్ అనే చక్కెర శిశువుల మెదడు ఎదుగుదలకు గణనీయంగా తోడ్పడుతున్నట్టు టఫ్ట్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు. పుట్టినప్పటి నుంచీ మెదడులో అనుసంధానాలు ఏర్పడుతూ, మెరుగవుతూ వస్తుంటాయి. ఇందుకు జన్యు, పర్యావరణ పరమైన అంశాలతో పాటు జీవితంలో ఎదురయ్యే అనుభవాలూ దారి చూపుతుంటాయి. సూక్ష్మ పోషకాల పాత్రా తక్కువేమీ కాదు. ముఖ్యంగా శిశువుల్లో చనుబాలు ముఖ్యభూమిక పోషిస్తాయి. శిశువుల వివిధ దశల్లో మెదడు ఎదుగుదలకు అనుగుణంగా చనుబాలలోని పోషకాల మోతాదులు మారిపోతుండటం ఆశ్చర్యకరం. తొలినెలల్లో తల్లిపాలలో



మేయో-ఇనాసిటోల్ పెద్దమొత్తంలో ఉంటున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సమయంలోనే శిశువుల మెదడులో నాడీ అనుసంధానాలు (సినాప్సెస్) చాలా వేగంగా ఏర్పడుతుంటాయి కూడా. నాడుల మధ్య ఈ అనుసంధానాల పరిమాణం, సంఖ్య పెరగటానికి మేయో-ఇనాసిటోల్ తోడ్పడుతున్నట్టు తేలింది. రక్తంలోని హానికారకాలు మెదడులోకి చేరకుండా అడ్డుకునే బ్యారియర్ బిడ్డ పుట్టిన తొలినాళ్లలో అంత సమర్థంగా పనిచేయదు. అందువల్ల ఆహారానికి శిశువు మెదడు చాలా ఎక్కువగా స్పందిస్తుండొచ్చని భావిస్తున్నారు. మెదడు సంపూర్ణ ఆరోగ్యానికి ఏయే దశల్లో ఎంత మేయో-ఇనాసిటోల్ అవసరమనేది తేలలేదు గానీ మొత్తానికిది మంచి ఫలితం చూపిస్తుండటం గమనార్హం.

# పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం



పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉండే ఆహార పదార్థాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.

పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్ఎండీ తెలిపింది.

ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy